# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శనివారం 8, ఏప్రిల్ 2023 | 16 పేజీలు


## అపర భద్రాద్రిలో వైభవంగా చంద్రరథోత్సవం



2లో...

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్
సా॥ 06 : 33

సహర్
ఉ॥ 04 : 39



## వేతనాలకై ఎదురు చూపులు



2 లో..

శ్రమ దోపిడికి గురౌతున్న అతిథి అధ్యాపకులు
6 నెలల నుండి వేతనాలు రాని వైనం
త్రిమెన్ కమిటీ ద్వారా నియామకం
సంవత్సరంలో 5 నుండి 6 నెలలు మాత్రమే వేతనాలు అందజేత
సిఎం కేసీఆర్ ఫిబ్రవరిలో అసెంబ్లీ సాక్షిగా 12 నెలల వేతనాలు ప్రతి నెల అందజేయాలని అధికారులకు ఆదేశం
నేటికి నోచుకోని వైనం
సమాన పనికి సమాన వేతనం కరువు
తీవ్ర ఇబ్బందుల్లో అతిథి అధ్యాపకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : త్రిమెన్ కమిటీ ద్వారా నియామకం అయిన ఇంటర్ అతిథి అధ్యాపకులకు సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సి ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం గత 6 నెలల నుండి వేతనాలు ఇవ్వకపోవడంతో అతిథి అధ్యాపకులు అర్థాకలితో అలమటిస్తున్నారు. ఫిబ్రవరి బడ్జెట్‌లో అతిథి అధ్యాపకులకు 12 నెలల వేతనం అందజేయాలని అందులో ప్రతి నెల వేతనం తప్పకుండా అందజేయాలని అధికారులను అసెంబ్లీ సాక్షిగా సిఎం కేసీఆర్ ఆదేశించినా ఫలితం లేకుండా పోయింది.

## మూడు సింహాలపై సీపీ ప్రమాణం చేయాలి



నాకే సంబంధమూ లేదని ప్రమాణం చేస్తా..?
పదవ తరగతి హిందీ పేపర్ ఎవరైనా లీక్ చేస్తారా..?
టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీను ముందు తేల్చండి
ప్రశ్నా పత్రాల లీక్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి
కవిత, కేటీఆర్ జైలుకు వెళ్లడం ఖాయం
బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్

వివరాలు మొయిన్‌లో...

## తెలంగాణాలో అనాగరిక, ఆటవిక పాలన కొనసాగుతోంది



2వ పేజీలో...

కేసీఆర్ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు కేరాఫ్‌గా మారింది
పోలీసులు కేసీఆర్ ఎలా చెబితే అలా చేస్తున్నారు
బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ తరుణ్‌చుగ్

కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో అనాగరిక, ఆటవిక పాలన కొనసాగుతోందనీ బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ తరుణ్‌చుగ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ను ఏప్రిల్ 5వ తేదిన అరెస్ట్ చేసిన విధానం అప్రజాస్వామికమని తరుణ్ చుగ్ వాఖ్యానించారు. శుక్రవారం కరీంనగర్‌లోని బండి సంజయ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తరుణ్‌చుగ్ పాల్గొని మాట్లాడారు.

## కొండగట్టులో అర్ధరాత్రి పోటెత్తిన దీక్షాపరులు





2 లో..

హనుమాన్ జయంతి సందర్భంగా వేలాదిగా మాల విరమణలు
కొనసాగుతున్న భక్తుల రాక
అంజన్నను దర్శించుకున్న సుమారు రెండు లక్షల మంది భక్తులు

# అపర భద్రాద్రిలో అత్యంత వైభవంగా చంద్రరథోత్సవం

మొదటి పేజి తురువాయి..



**ప్రభాతవార్త, ఇల్లందకుంట:** అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో మార్చి 28 నుండి ఏప్రిల్ 9 వరకు జరుగు బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం చంద్రరథోత్సవాన్ని దేవాదాయశాఖ, ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో, వేలాదిమంది భక్తుల నడుమ, భాజాభజంత్రీలు, మేళతాళాలు, పండితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. చైత్ర శుద్ధ పౌర్ణమి ఉపరి పాడ్యమి గురువారం సాయంత్రం స్వామివారు చంద్ర రథంపై వేంచేసి శుక్రవారం చంద్రరథోత్సవంలో భాగంగా పెద్ద రథముపై తిరుమాడా వీధులలో మధ్యాహ్నం మూడు గంటల వరకు ఊరేగింపుగా తిరుగుతూ రాముల వారు భక్తులకు దర్శనం ఇచ్చారు. పెద్ద రథాన్ని చూడటానికి చుట్టు ప్రక్కన గ్రామాల నుండి వేలాది మంది భక్తులు తరలి వచ్చారు. చంద్రరథంపై కొలువైన స్వామివారిని దర్శించుకొని భక్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు. పెద్ద రథాన్ని చూడడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకము కలగకుండా ఆలయ ఈవో కందుల సుధాకర్ సూచనల మేరకు ఇన్‌చార్జ్ ఈవో వెంకన్న అన్ని సదుపాయాలను ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ తోట తిరుపతి పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేశారు.

# కొండగట్టులో అర్ధరాత్రి పోటెత్తిన దీక్ష పరులు

మొదటి పేజి తురువాయి..



**మల్యాల, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా బాసిలుతున్న కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా భక్తుల రద్ధీ పోటెత్తుతుంది. శ్రీ స్వామివారి జన్మదినం సందర్భంగా జరిపే చిన్న హనుమాన్ జయంతి గురువారం రోజు జరిగినప్పటికి శుక్రవారం నాడు కూడా భక్తుల రాక కొనసాగుతూనే ఉంది. ఇదిలా ఉండగా గురువారం అర్ధరాత్రి అంజన్న దీక్షస్వాములు ఒక్కసారిగా వేల సంఖ్యలో కొండపైకి తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు కాషాయ మయమయ్యాయి. జై శ్రీరామ్... జై హనుమాన్ నామ స్మరణతో మారుమోగింది. కాగా దీక్షల విరమణకు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది దీక్షస్వాములు పోటిపడ్డారు. మాల విరమణ క్యూలైన్లు అన్ని నిండిపోయి దీక్షల విరమణ వద్ద వందలాదిగా గుంపులతో అర్చకులు దీక్షల విరమణ చేసేందుకు భక్తులు ఒక్కసారిగా తరలి రావడంతో కొనేరు ప్రాంగణమంతా అంజన్న భక్తులతో కాషాయ వర్ణంగా మారింది. అనంతరం శ్రీ స్వావారి దర్శనానికి ఓపెన్ క్యూలైన్లతో పాటు ఫ్లై ఓవర్ క్యూలైన్‌ల ద్వారా కూడా దర్శనం కల్పించారు. ఇదిలా ఉండగా అంజన్న జయంతి గురువారమే ఉన్నప్పటికి శుక్రవారం రాత్రి వరకు కూడా కొండపైకి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుండి దీక్షల స్వాములు ఇంకా తరలి వస్తూనే ఉన్నారు. దీంతో కరీంనగర్, జగిత్యాల ప్రధాన మార్గాలన్ని అంజన్న భక్తుల వాహనాలు భక్తుల పాదయాత్రలో రద్దీగా మారాయి. ఇదిలా ఉండగా భక్తుల వాహనాలు భక్తుల పాదయాత్రలో రద్దీగా మారాయి. ఇదిలా ఉండగా జయంతి ఉత్సవాలకు వచ్చిన పోలీసులు టెన్త్ పరీక్షలు వెళ్ళడంతో కొండపైన బందోబస్తు మధ్యలోనే ముగించారు. కాగా మాల విరమణ కేశఖండన వద్ద భక్తుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. కాగా జయంతి ఉత్సవాలు ముగిసినప్పటికి దీక్షలు చేపట్టిన వందల మంది భక్తులు ఇంకా కొండగట్టుకు తరలి వస్తూనే ఉన్నారు.

# తెలంగాణాలో అనాగరిక, ఆటవిక పాలన కొనసాగుతోంది

మొదటి పేజి తురువాయి..



న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందనీ, న్యాయమే గెలిచిందన్నారు. పోలీసులు తెలంగాణాలో కేసీఆర్ ఎలా చెబితే అలా చేస్తున్నారని ఆరోపించారు. ఐఏఎస్, ఐపీఎస్‌లు కూడా కేసీఆర్ ఎలా చెప్తే అలా చేస్తుడటం విడ్డూరంగా ఉందన్నారు. ఒక పార్లమెంట్ సభ్యుడిని ఎలాంటి నోటీస్, వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారనీ ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం అవినీతి అక్రమాలకు కేరాఫ్‌గా మారిందన్నారు. బండి సంజయ్ నిరుద్యోగ యువత కోసం పోరాటం చేస్తున్నారనీ తెలిపారు.ఒక లోక్ సభ సభ్యుడికే రక్షణ లేదంటే రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగుతోందన్నారు. ప్రజల్లో కేసీఆర్ పాలనపై తీవ్ర అసహనం. ఆగ్రహం వ్యక్తమవుతోందన్నారు. తెలంగాణాలో పేపర్ లీక్ మాఫియా రాజ్యమేలుతుందని విమర్శించారు. ఆలీబాబా నలభై దొంగల్లాంటి మంత్రి మండలిని పెట్టుకుని నియంతృత్వ పాలన కేసీఆర్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణా యువత కోసం పోరాటం చేసినందుకు సంజయ్‌ను అరెస్ట్ చేశారా అని ప్రశ్నించారు. తెలంగాణ యువత కోసం బీజేపీ పోరాటం ఆగదన్నారు. రాత్రికి రాత్రే ఓ ఆటంకవాది తరహాలో ఓ పార్లమెంటేరియన్ అరెస్ట్ చేసిన విధానం దురదృష్టకరమని తెలిపారు. పేపర్ లీకేజీ మాఫియా వెనుక ఎవరున్నారో కేసీఆర్ చెప్పాలనీ డిమాండ్ చేశారు. బండి సంజయ్ మొబైల్ తీసుకెళ్లి ఏం చేశారో తెలపాలన్నారు. చట్టం, న్యాయం అన్నింటినీ పక్కనబెట్టి ఓ ఎంపీ మొబైల్‌ను లాక్కోటడానికి పోలీసులు మొబైల్ దొంగలా అని అన్నారు. తెలంగాణ ప్రజలు సుప్రీం, బండి సంజయ్ బెయిల్ కేసీఆర్ సర్కారుకు చెంపపెట్టు లాంటిదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు క్రిష్టారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు జె. సంగప్ప, పోరెడ్డి కిశోర్‌రెడ్డి, కార్యదర్శులు జయశ్రీ ఉమారాణి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వేతనాలకై ఎదురు చూపులు

మొదటి పేజి తురువాయి..

సిఎం ఆదేశాలు ఇప్పటికీ నెరవేరకపోవడంతో అతిథి అద్యాపకులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్యాబోధనకై రాష్ట్ర ప్రభుత్వం 2013 సంవత్సరం నుండి త్రిమెన్ కమిటీ ద్వారా అతిథి అధ్యాపకుల నియామం చేపట్టింది. రాష్ట్రంలో 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి.కాగా రాష్ట్రంలో 2013 నుండి 2018 వరకు 1654 మంది అతిథి అధ్యాపకులను పిజి అర్హత ఉన్నవారిని ప్రభుత్వం జిఓ నెం. ఎస్ఇఆర్-2-2/3751-2015 ద్వారా నియమించింది.ఈ అధ్యాపకులు ప్రతి నెల 72 పీరియెడ్‌లు విద్యార్థులకువిద్యను బోదిస్తే ప్రతి పీరియడ్‌కు రూ. 300ల నుండి 390 చొప్పున ప్రభుత్వం వేతనం ఇస్తుంది.కాగా వీరికి సెలవులతో సంబంధం లేకుండా బోదిస్తేనే వేతనం వస్తుంది. ఒక నెలలో 72 పీరియెడ్‌ల కంటే ఎక్కువ పీరియెడ్‌లు బోధిస్తే వాటికి సంబంధించిన ఎలాంటి వేతనం రాదు. కరోనా సమయంలో సంవత్సరంన్నర కాలంలో వేతనాలు ఇవ్వలేదు. 2020-21 సంబంధించిన వేతనాలు 3 నెలలు మాత్రమే అందాయి.2021-2022 సంవత్సరంలో జూన్‌లో అడ్మిషన్లు ప్రారంభమై ఆన్‌లైన్ క్లాసులు చెబుతున్నప్పటికి అతిథి అధ్యాపకులకు వేతనాలు ఇవ్వలేదు. కాంట్రాక్టు లెక్చరర్‌లకే వేతనాలు అంజేస్తున్నారని అతిథి అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం 5 నుండి 6 నెలలకు సంబంధించిన వేతనాలు అందజేస్తున్నారని, ఇతర కాంట్రాక్టు, మైనార్టీ, ఆశ్రమ పాఠశాలలోనే ఉపాధ్యాయులకు, అద్యాపకులకు, గురుకులాల్లో పనిచేసే అధ్యాపకులకు 12 నెల వేతనంతోపాటు ప్రతి నెల ఫిక్స్‌డ్ వేతనం అందజేస్తున్నారని మాకు ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రిం కోర్ట్ సమాన పనికి సమాన వేతనం జివో ఉన్నప్పటికి ప్రభుత్వం మాత్రం సరైన వేతనాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వం నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరీ, మార్చి మాసంతో పాటు గత జూన్ మాసంతో కలుపుకొని 6 నెలలు వేతనం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతిరోజు వెళ్లి బయోమెట్రిక్ సంతకం చేసి కాంట్రాక్టు, రెగ్యులర్ అధ్యాపకుల వలె పనులు చేస్తున్నప్పటికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని కన్నీరు మున్నీరవుతున్నారు.అతిథి అధ్యాపకులను రెగ్యులరైజ్ చేస్తానని సిఎం కెసిఆర్ సిఎం కెసిఆర్ అసెంబ్లీలో ప్రతినెల వేతనం ఇవ్వాలని తెలపడంతో ఎంతో సంతోషం వ్యక్తం చేశామని ఇప్పటికీ ఒక్క రూపాయి రాకపోవడంతో ఎలా జీవనం సాగించేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనంతోపాటు,12 నెలల వేతనాలు అందజేస్తూ,అందులో ప్రతి నెల వేతనాలు అందజేయాలని ప్రభుత్వం కాంట్రాక్ట్ లెక్చరర్ల వలె గుర్తించాలని అతిథి అధ్యాపకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



**ప్రభుత్వానికి వెట్టి చాకిరి చేస్తున్నాం...**
**గుర్రాల సాయికృష్ణ**
**అతిథి అధ్యాపకులు ॥45 జగిత్యాల జిల్లా అధ్యక్షులు**
**ఫిజిక్స్ అధ్యాపకులు, బాలుర జూనియర్ కళాశాల, కోరుట్ల.**

ఇప్పటికైనా ప్రభుత్వం జూనియర్ కళాశాలలో రెగ్యులర్, కాంట్రాక్ట్ లెక్చరర్లతో సమానంగా పనిచేసినప్పటికి సమాన వేతనం ఇవ్వడం లేదని, సంవత్సరంలో 4 నెలల నుండి 5 నెలల వేతనాలు మాత్రమే వస్తుందని అదికూడా సంవత్సరం తరువాతే వస్తుందని, ఈ సంవత్సరం నవంబర్ నుండి మార్చి వరకు అలాగే జూన్ వేతనం ఇప్పటికీ ఇవ్వలేదని, ప్రభుత్వం ఇప్పటికైనా మమ్ములను గుర్తించి కాంట్రాక్టు లెక్చరర్స్ మాదిరిగానే గుర్తించి పేర్కొన్నారు.



**ప్రభుత్వ దృష్టిలో మేమున్నామోలేదో తెలియదు... ఉప్పుల శిరీష**
**అతిథి అధ్యాపకురాలు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి**
**మాథ్స్ అధ్యాపకురాలు, బాలికల జూనియర్ కళాశాల కోరుట్ల.**

జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్, రెగ్యులర్ లెక్చరర్లతో సమానంగా పనిచేస్తున్నామని వేతనాల విషయంలో కోతలు పెడుతున్నారని త్రిమెన్ కమిటీ ద్వారా ఎన్నికైన మేము మాకు పీరియడ్ వారిగా విద్యను బోదిస్తేనే డబ్బులు వస్తున్నాయని కాంట్రాక్ట్ లెక్చరర్లకు అలాంటి నిబందన లేదని ప్రభుత్వం ఇప్పటికైనా మమ్ములను గుర్తించి కాంట్రాక్ట్ లెక్చరర్లవలె వేతనాలు అందజేసి, ప్రతి నెల వేతనం అందజేయాలని,ప్రభుత్వం వేతనాలు ఇవ్వాలని పేర్కొన్నారు.



**ఉద్యోగానికి భద్రత లేదు... ప్రతి నెల ఫిక్స్ వేతనం ఇవ్వాలి... కల్లెపల్లి శంకరయ్య**
**ఫిజిక్స్ అతిథి అధ్యాపకులు, ఎస్‌కెఎన్ఆర్ బాలుర జూనియర్ కళాశాల, జగిత్యాల జిల్లా**

మేము పనిచేస్తున్న కళాశాలలో వచ్చే సంవత్సరం ఉంటామో ఉండమో ఉద్యోగం ఉంటుందో లేదో తెలియని పరిస్థితుల్లో పనిచేస్తున్నామని,కాంట్రాక్ట్ లెక్చరర్స్ వలె డెమో, ఇంటర్వ్యూ, పిజి పర్సంటేజ్ ద్వారా త్రిమెన్ కమిటీచే నియామకం అయినామన్నారు. ప్రతి నెల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని కాంట్రాక్ట్ లెక్చరర్స్ వలె సబ్జెక్ మొత్తం చెబుతామని పీరియడ్ వారీగా వేతనం ఇవ్వడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రతి నెల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వడంతోపాటు రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.



**సంవత్సర ప్రారంభంలోనే విధుల్లోకి తీసుకోవాలి... మల్లారపు ప్రవీణ్ కుమార్**
**బాటనీ అతిథి అధ్యాపకులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడిమ్యాల.**

ప్రతి సంవత్సరం కళాశాల ప్రారంభం నుండే నియామకం చేపట్టడం లేదని, అడ్మిషన్ పూర్తయిన తర్వాత అక్టోబర్ మాసంలో విదుల్లోకి తీసుకుంటున్నారని సంవత్సరంలో 5 నుండి 6 నెలలు మాత్రమే పని చేస్తున్నామన్నారు. కాంట్రాక్ట్, మైనార్టి,ఆశ్రమ పాఠశాలల్లో, గురుకులాల్లో పనిచేసే అధ్యాపకులకు 12 నెలల వేతనం ఇస్తున్నారని, మాకు చాలి చాలని వేతనాలతో కుటుంబాలను పోషించలేక పోతున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం 12 నెలల వేతనాలతోపాటు, ఫిక్స్‌డ్ వేతనాలు ఇవ్వాలని,అసెంబ్లీలో సిఎం కేసీఆర్ పేర్కొన్నప్పటికీ కార్యరూపం దాల్చలేదని ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ఇతర అధ్యాపకుల వలే గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.

# రైతు రుణమాఫీ, నిరుద్యోగ భృతి మీద ఉద్యమ శ్రీకారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలోని శ్రీ మల్లిఖార్జున ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి సభ్యులు ఓదెల జడ్‌పిటిసి గంట రాములు యాదవ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పెద్దపల్లి మాజీ ఎంపిపి వేముల రామ్మూర్తి పాల్గొని రైతుల రుణమాఫీ, నిరుద్యోగ భృతి కొరకు దరఖాస్తుల ఉద్యమానికి నూతనంగా శ్రీకారం చూడుతూ ప్రెస్‌మీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ 2014, 2018 ఎన్నికల సందర్భంగా తన మేనిఫెస్టోలో రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ, దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, ఇలా చాలా హామీలు మేనిఫెస్టోలో ఇచ్చుకుంటూ పోయారు, ఇదంతా నిజం అనుకోని ప్రజలు 2014 లో అలాగే 2018 లో రెండుసార్లు అధికారం బిఆర్ఎస్ పార్టీకి కట్టబెట్టారు. కానీ ఇంత వరకు ఈ ప్రభుత్వంలో ఏ ఒక్క పేదవాడికి కూడా న్యాయం జరగలేదు, ఏ ఒక్కరికి నిరుద్యోగ భృతి ఇవ్వాలేదు, రైతులకు రుణమాఫీ చేయలేదని, ప్రతి నియోజకవర్గానికి 5000 ల డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని ఇంత వరకు ఇవ్వలేదని, దళితులకు ఒక సెంట్ భూమి కూడా ఇవ్వలేదని అన్నారు. ఈ పెద్దపల్లి నియోజకవర్గంలో దళిత బంధు పేరుతో ఊరికి ఒకరికి ఇస్తే అది వాళ్ళ పార్టీ కార్యకర్తలకు తప్ప నిజమైన లబ్ధిదారులకు ఇవ్వలేదని, మొత్తానికి ఈ ప్రభుత్వంలో పేద ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని వారికి ఆశ చూపెట్టి ఓట్లు



దండుకున్నారూ తప్ప ఏ ఒక్కరికి న్యాయం చేయలేదన్నారు. అందుకే పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నూతన ఉద్యమానికి శ్రీకారం చేపట్టారు. నేరుగా సిఎంకి నిరుద్యోగులు, రైతులు, ప్రజలు, విద్యార్థులు అందరూ లబ్ధిదారులకు సంబంధించిన దరఖాస్తులు రాసి నేరుగా సిఎం కార్యాలయానికి పంపించే కార్యక్రమం చేపట్టామన్నారు. ఇలాంటి సమస్యలు ప్రజాక్షేత్రంలో ప్రజా ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం ఏర్పడుతయాన్నారు. ఒకవేళ సిఎం కేసీఆర్ స్పందించకుంటే కోర్టు ద్వారా అయినా ఇప్పించే వరకు ఈ ఉద్యమం ఆపేది లేదన్నారు. ప్రతి ఒక్కరికి 2014, 2018 ఎన్నికలలో ఇచ్చిన హామీలన్ని వెంటనే నేరవేర్చాలని, నిజమైన నిరుద్యోగ లబ్ధిదారులు ఎవరైతే ఉన్నారో 10వ తరగతి పాస్ అయినా విద్యార్థుల నుండి మొదలుకుని పిహెచ్‌డి చేసే విద్యార్థుల వరకు ఉద్యోగం రాని వారందరూ నిరుద్యోగులే వారిని గుర్తించి వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ భృతి నెలకు 3016 రూపాయలు ఇవ్వాలని, అలాగే రైతులందరికి ఇచ్చిన ఒక లక్ష రుణమాఫీ వెంటనే రైతులందరికి రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, అరాచకులు ప్రశ్నించే వారి మీద దాడులు అక్రమ కేసులు ఇలాంటి ఆరాచక కుటుంబ పాలనను రానున్న ఎన్నికల్లో అంతం చేయడానికి ఈ బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడానికి ఏప్రిల్ రెండో వారంలో కాంగ్రెస్ శాసన సభ పక్ష నేత భట్టి విక్రమార్క హాత్ సే హాత్ లో భాగంగా పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పెద్దపల్లి, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల మీదుగా 3 రోజులుగా నడవడం జరుగుతుందన్నారు. కాబట్టి ఈ పాదయాత్రని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ప్రజలు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మాజీ ఎంపిపి సమిండ్ల శ్రీనివాస్ రావు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మధ్యవేని రవి, ఓదెల కాంగ్రెస్ నాయకులు గడిగొప్పుల సంతోష్, నాంసానిపల్లి మాజీ ఎంపిటిసి ముంజల రాజేశం, ఉప సర్పంచ్ వేల్పుల సరోజన ఐలయ్య, మాజీ ఉప సర్పంచ్ అటెపల్లి రాజు, మాటూరి నర్సయ్య, యూత్ నాయకులు పల్లె మధు, కనుకుంట్ల శ్రీనివాస్, రాజు, మహేందర్, అనిల్, కుమార్, లక్ష్మయ్య, మల్లయ్య, అనిల్, బన్ని, అజయ్, నాగరాజు, కుమార్, శ్రీకాంత్, అరవింద్, సిద్ధు, అక్షిత్, విష్ణు, కృష్ణ సాయి, అనిల్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# కర్ణగంటి మంజులరెడ్డి క్రికెట్ టోర్నమెంట్‌లో అపశృతి

### క్రికెట్‌లో ఫీల్డింగ్ చేస్తూ హార్టు స్ట్రోక్‌తో చనిపోయిన యువకుడు

చిగురుమామిడి, ప్రభాతవార్త





చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన శనిగరం ఆంజనేయులు (35) అను యువకుడు శుక్రవారం రోజున జరిగిన క్రికెట్ ఆటలో ఫీల్డింగ్ చేస్తూ హార్టు స్ట్రోక్‌తో కుప్పకూలి చనిపోయిన ఘటన ఆ కుటుంబంలో విషాదాన్ని నింపింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గత పది రోజుల నుండి హుస్నాబాద్‌లో నియోజికవర్గ స్థాయిలో సామాజిక సేవకురాలు కర్ణగంటి మంజులారెడ్డి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న నేపథ్యంలో సుందరగిరి గ్రామ యువకుడు శనిగరం ఆంజనేయులు శుక్రవారం రోజున ఉదయం 11గంటల ప్రాంతంలో క్రికెట్ ఆటలో పాల్గొని ఫీల్డింగ్ చేస్తూ హఠాత్తుగా హార్టు స్ట్రోక్‌తో కుప్పకూలడం జరిగిందని, వెంటనే హుస్నాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించిన కొద్ది సేపట్లోనే మరణించాడని, హార్టు స్ట్రోక్‌గా డాక్టర్లు నిర్ధారించారని వారు అన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ ఓదార్చి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపి, దహనఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించి, కుటుంబానికి ప్రభుత్వం నుండి సాయాన్ని అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇందులో సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఉపసర్పంచ్ జంగ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామోజు కృష్ణమాచారి, వార్డు సభ్యులు కంది తిరుపతి రెడ్డి, వంతడ్పుల దిలీప్‌కుమార్, కంది శంకర్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా జివిఆర్ జన్మదిన వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :

కరీంనగర్ సుడా చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు జన్మదిన వేడుకలు శుక్రవారం మానకొండూర్ కేంద్రంలో బిఆర్ఎస్ కార్యకర్తలు, అబిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టి ఘనంగా నిర్వహించారు. మానకొండూర్ మండల కేంద్రంలోని పల్లెమీద బస్టాండ్ వద్ద జడ్పీటీసీ శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జివిఆర్ జన్మదిన వేడుకల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ పాల్గొని కేక్ కట్ చేపి స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్డర్ రసమయి బాలకిషన్ మాట్లాడుతూ తెలంగాణ ఉధ్యమంలో జివి రామకృష్ణారావు క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక జిల్లా మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. జివిఆర్ రానున్న



రోజుల్లో మరింత ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. జివిఆర్ మీద ఉన్న అభిమానంతో జన్మదిన వేడుకలను ప్రతి పల్లెల్లో ప్రజలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, నెల్లి మురళి, పడాల సతీష్, శ్రీనివాస్, శ్యాంసన్, అడప శ్రీనివాస్, దండబోయిన శేఖర్, కడారి ప్రభాకర్, బెల్లం శ్రీనివాస్, తిరుపతిగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

### జివిఆర్ జన్మదిన వేడుల్లో కలుసుకున్న బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే రసమయి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి

మానకొండూర్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో మండల టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ పాల్గొని ఇద్దరు నేతలు రసమయి, అరపెల్లి ఒకరినొకరు సోదర భావంతో పలకరించుకొని కేక్ తినిపించుకున్నారు. బిఆర్ఎస్ పార్టీలో గత కొంతకాలంగా రెండు వర్గాలు కొనసాగుతున్నాయని పతిపక్షాలు చేసిన ఆరోపణలు అవాస్తవమని అందరి ముందే తెలిసిపోయింది. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తున్న కొత్త జైపాల్‌రెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త



సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జైపాల్‌రెడ్డి పొందుతున్నారు. శుక్రవారం కరీంనగర్‌లోని మంచిర్యాల చౌరస్తా సమీపంలో గల మజీద్ దగ్గర సుమారు 350 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ ప్రతినిధులు కొత్త జైపాల్‌రెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా కొత్త జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం పురస్కరించుకొని సేవ కార్యక్రమాలు చేస్తున్నట్లు వారు తెలిపారు. రంజాన్ మాసం పవిత్రమైనదని రోజ పాటిస్తూ ప్రార్థనలు చేస్తుంటారని గురు చేశారు. ఈ కార్యక్రమంలో చైత్రి ఛానల్ ఎండి సృజన్‌రావు, మిత్రమండలి సభ్యులు ఆరిఫ్ జాబ్రి, ఎంఏ కలీం, అయ్యుబ్ అలీ, అంజద్ లాలా, ఒసామ జాబ్రీ, సవేరాఅండ్ టీమ్‌తో పాటు అక్కనపల్లి నాగరాజు, వైదరామానుజం, మోహన్‌రెడ్డి, పొన్నం పరశురాములు, నల్ల శ్రీనివాస్, జాగిలం శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ను కలిసిన బిజెపి నాయకులు

పాలకుర్తి, ప్రభాతవార్త.

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ బెయిల్‌పై జైలు నుంచి విడుదలన సందర్భంగా కరీంనగర్‌లోని ఆయన నివాసం వద్ద బిజెపి నాయకులు తొగరి తిరుపతి, కంకటి శ్రీనివాస్, మల్క సురేందర్, బుర్ర సది గౌడ్, గండికోట బొబ్బిలి రాజ్, కొండపలకల రాజశేఖర్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మా



నించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని అరెస్టులు చేసిన చివరకు ధర్మమే గెలుస్తుందని మరోసారి నిరూపితమైందని వారు అన్నారు.

## పెనుయేలు చర్చిలో ఘనంగా గుడ్‌ఫ్రైడే

పెన్‌పహాడ్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:



మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని, మండల పరిధిలోని చీదెళ్ల పెనుయేలు వర్షిప్ సెంటర్ చర్చిలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే ఆరాధన ఘనంగా నిర్వహించారు. తొలుత గుడ్ ఫ్రైడే సంకీర్తనలు ఆలపించారు. గుడ్‌ఫ్రైడేను ఉద్దేశించి ఆ సంఘకాపరి పాస్టర్ జెజె సామ్యూల్ సన్ మాట్లాడుతూ, ప్రపంచ మానవాలి కోసం తన ప్రాణం పణంగా పెట్టి తన స్వరక్తంతో మనల్ని కొని మన పాపముల నుండి విడిపించేందుకు ఈ భూమి మీదకు దైవ కుమారుడు అయిన క్రిస్తు యేసు వచ్చి సర్వ మానవాలి రక్షణ కోసం ప్రాణం పెట్టి.. మనల్ని ఈ లోక పాపముల నుండి యేసుక్రీస్తు విడిపించాడని, యేసుక్రీస్తు వారు సిలువపై పలికిన చివరి ఏడు మాటలు వివరణ చెప్పి అనంతరం సంఘంలో బోధించాడు. మన నుండి ఏమి ఆశించకుండా మన మనస్సు మార్చుకోమని చెప్పిన గ్రంథం, పాపాలను విడిచి పెట్టి సత్యంలో నడవాలని బోధించిన సత్య వాక్యం బైబిల్ అని సామ్యూల్ సన్ అన్నారు. అందరూ మారు మనస్సు పొంది బైబిల్ మార్గంలో నడవాలని అన్నారు. మండలంలోని అన్ని పెనుయేలు సంఘాలలో గుడ్‌ఫ్రైడే ఆరాదనలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాణిక్యమ్మ, పౌలు, లాజరు, సమాదానం, సువార్త, వీరాచారి, పరిమళ, మార్తమ్మ, జానకమ్మ, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాక మల్లేష్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు


భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్ పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేయగా అనంతరం కార్యకర్తలు ఆయనకు శాలువాలతో సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రెడ్డి, కోర్ కమిటీ నాయకులు అనీ రెడ్డి జగన్‌రెడ్డి, ట్వింకిల్ కార్ వెంకటేశం, భారత లవకుమార్, పానుగంటి లిగస్వామి, ఉడతల సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## మార్క నర్సమ్మకు ఘన నివాళి

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని రెడ్లరేపాకకు చెందిన మార్క నరసమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందింది. కాగా శుక్రవారం నర్సమ్మ దశదిన కర్మల సందర్భంగా నకిరేకర్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నోముల మల్లేశం, నీలం బాపురావు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల

బీబీనగర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త



రంజాన్ పర్వదినం సందర్భంగా శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి ఆద్వర్యంలో తన నివాసంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, ఉప సర్పంచు దస్తగిరి, నాయకులు కొంతం లింగయ్య, ఎండి.మోహిన్, ఎలుగల నరేందర్, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే హ్యాట్రిక్ విజయం :గాదరి కిషోర్‌కుమార్

నూతనకల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే మూడవసారి గెలుపుకు నాంది పలుకుతాయని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఏర్పడిన టీఆర్ఎస్ పార్టీ 8 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన అనంతరం దేశ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ఏర్పడిందని, కేసీఆర్ రానున్న రోజుల్లో అభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశ ఎట్టనున్నారని తెలిపారు. గత పాలకుల కాలంలో ఎడారిగా మారిన తుంగతుర్తి నియోజకవర్గం హత్యలతో రక్తం పారిన ఈ ప్రాంతంలో గోదావరి జలాలతో సస్యశ్యామలమై పంటలు పండుతున్నాయని వారన్నారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు, బీమా, ఆసరా పింఛన్, వంటి అనేక అభివృద్ధి సంక్షేమ పతకాలు రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ని గెలిపిస్తారని దీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి పౌరునికి తెలియపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మతోన్మాద బీజేపీ రాష్ట్ర మతా వ్యాప్తి పేరుతో దేశంలో అల్లకొల్లాలను సృష్టిస్తున్నారని అన్నారు. కనీసం పదవ తరగతి పేపర్ లీకేజీలో కూడా బీజేపీ నాయకుల పాత్ర ఉండడం అవమానకరమని విమర్శించారు. ఈ ఆత్మీయ సమ్మేళనమే బీఆర్ఎస్ బలగమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి డైరెక్టర్ ఒంటెద్దు నరసింహారెడ్డి, భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్‌పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఎసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలుగౌడ్, సర్పంచ్ల పోరం మండల అద్యక్షులు చూడి లింగారెడ్డి, స్థానిక ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు, తాడూరి లింగయ్య, మోహన్ రావు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : పుట్ట మల్లేష్


ఆలేరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:



సీఎం రిలీప్ పేదలకు వరం అని, దానిని సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపాలిటి కేంద్రంలో వివిధ వార్డులలో లబ్దిదారులకు తోట ఎల్లయ్య 60,000, ఎగ్గిడి సాయిరాం 57,000, చింతకింద ఆంజనేయులు 37,500 షేక్ మతిన్ 27,500, కందుల శ్రీకాంత్ 19,000 బండి అండాలు 25,000, చెక్కిళ్ల నవ్య 60,000, జట్ట శివప్రసాద్ 30,000 సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాదవి వెంకటేష్, కౌన్సిలర్ రాయపురం నరసింహులు, బేతి రాములు, కందుల శ్రీకాంత్, కోఆప్షన్ సీస రాజేష్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, ఆర్‌టీఏ నెంబర్ పంతం కృష్ణ, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, కుండే సంపత్, జూకంటి ఉప్పలయ్య, పాసిగంటి శ్రీనివాస్, దుడుక గణేష్, మెరుగు కృష్ణమూర్తి, దుర్గేష్, బింగి రవి, ముదిగొండ శ్రీకాంత్, పూల శ్రవణ్, ఆలేటి బాలకిషన్, సరాబు సంతోష్, దెయ్యాల సంపత్, మన్నే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపూర్‌కు ఉత్తమ జాతీయ అవార్డు


ఆత్మకూర్ఎస్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందజేసి అమలు చేయడంలో ఆత్మకూర్ మండలం ఏపూరి గ్రామ పంచాయి తీకి మన రాష్ట్ర స్థాయి, మీరు జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయితీగా ఎన్నికయింది. 2021/22 ఏడాదికి గాను జాతీయ స్తాయిలో దీన్ దయాల్ ఫ్రెండ్లీ పంచాయితీ అవార్డుకు ఏపూర్ సర్పంచ్ సానబోయిన రజితా సుధాకర్ ఎంపికయ్యారు. గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలతో పాటు రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి దత్తత తీసుకొని ప్రత్యేక నిధులు కేటాయించారు. అదే విధంగా రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గ్రామాన్ని సందర్శించి సుమారు 50 లక్షల అభివృద్ధి నిధులు అందజేశారు. మహిళా సర్పంచ్‌గా అన్ని పార్టీల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అబివృద్ధి సాధించిన సర్పంచ్ రజిత సుధాకర్‌ను పలువురు అభినందించారు. గ్రామ అభివృద్ధిలో సహకరించిన రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి అవార్డుకు సహకరించిన మంత్రి జగదీష్‌రెడ్డికి వివిధ శాఖల అధికారులకు ప్రజాప్రతినిదులకు సర్పంచ్ రజిత సుధాకర్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి: గౌడిచర్ల సత్యనారాయణగౌడ్

తుంగతుర్తి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:



కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రబుత్వం కృసి చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నియోజకవర్గ అద్యక్షులు గౌడిచర్ల సత్యనారాయణగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో కార్మికులకు లేబర్ బీమా కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ తన సొంత ఖర్చులతో భవన నిర్మాణ కార్మికుల కోసం లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను అందిస్తున్నారని అన్నారు. 18 నుండి 55 సంవత్సరాలు ఉన్న ప్రతి కార్మికుడు బీమా సౌకర్యానికి అర్హులని అన్నారు. కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.6,30,000 సహజ మరణానికి రూ.1,30,000 శాశ్వత అంగవైకల్యానికి రూ.4,30,000, తాత్కాలిక అంగవైకల్యానికి రూ.2,30,000 కూతురు వివాహానికి రూ.30 వేలు, కూతురు ప్రసవానికి రూ.30 వేలు కార్మిక శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## దేవాలయ నిర్మాణానికి విరాళం

పెన్‌పహాడ్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి, దుర్గా మహేశ్వర, దేవాలయ నిర్మాణంలో భాగంగా శుక్రవారం గ్రామానికి చెందిన దాత మాతంగి అరవిందు దర్మపత్ని ఉషారాణి రూ.10116లను దేవాలయ నిర్మాణ కర్త, గ్రామ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావుకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు మాట్లాడుతూ దాతల సహకారంతో నిర్మిస్తున్న దేవాలయాలను విరాళం అందించటం అభినందనీయం అన్నారు. దేవాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు బాగస్వాములై విరాళం అందించాలని దాతలను కోరారు. ఈ కార్యక్రమంలో దొంగరి నాగయ్య, జడ వీరయ్య, కొప్పోలు రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.






## గో విజ్ఞాన పరీక్షలో భాగస్వాములు కండి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలంగాణ గో విజ్ఞాన పరీక్షలో భాగస్వాములు కావాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓంకార్



భవన్లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ భారతీయ గోవుల వైజ్ఞానిక విశేషాలు, ప్రత్యేకతలు, ధార్మిక,వైదిక విజ్ఞానం గురించి,ఆరోగ్యం తదితర విషయములపై ప్రభావం,ప్రపంచంలో నేటి ఆవశ్యకతల గురించి తెలుసుకొనుటకై ఈ పరీక్షలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ పరీక్షలు ఆన్లైన్లో జరుగుతాయని అందుకుగాను గూగుల్ లోకి వెళ్లి గోవిగ్యన్ ఇన్ అని టేప్ చేసి లోకివేళ్లి పరీక్ష రాయవలసి ఉంటుందని తెలిపారు.ఈ పరీక్షకు యువకులు,మహిళలు,ఉద్యోగస్తులు,అందరు వ్రాయవచ్చునని తెలిపారు.ఈ పరీక్ష ఈనెల 6 నుండి 12వ తేది వరకు జరుగుతాయని భారత్,విదేశాలలో ఉన్న వారు కూడా పాల్గొనవచ్చునని తెలుగు,హిందీ,ఆంగ్లం,3 భాషలలో ఆన్లైన్ పరీక్ష రాయవలసి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు మామిడాల రాములు,తవుటు రామచంద్రం,బిరెల్లి సంతోష్‌కుమార్,జిల్లా గోసేవా ప్రముఖ్,బర్థఫు శ్రీనివాస్,నగర గోసేవా జిట్టవేని అరుణ్,త్రిలోక్,నరేంధర్‌రావు,నరేంద్రుల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మేదరి జిల్లా రాజకీయ చైతన్య వేధిక జిల్లా అధ్యక్షునిగా వేముల సంతోష్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశం జిల్లా మేదరి సంఘం అధ్యక్షులు ఇందూరు గంగాధర్ నిర్వహించగా ఇట్టి సమావేశంలో జగిత్యాల మేదరి జిల్లా రాజకీయ చైతన్య వేధిక జిల్లా అధ్యక్షుడుగా వేముల సంతోష్‌ను నియమించారు.ఈ సందర్భంగా వేముల సంతోష్ మాట్లాడుతూ మేదరి కుల బాంధవులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శేర్ల రాజేశం,కోశాధికారి గైని శరత్‌కుమార్,ఉపాధ్యాక్షులు పిల్లి కిషన్,గైని లచ్చన్న,కేరపు శ్రీనివాస్,వేముల రమేష్,తదితరులు పాల్గొన్నారు.వేముల సంతోష్ నియామకం పట్ల లింగంపేట శ్రీనివాస్,అంకార్ సుధాకర్,గాజోజు సంతోష్,జిట్టవేణి అరుణ్,నీలగిరి వికాస్,మైలారపు భార్గవ్,తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే

## విగ్రహాలను ఏర్పాటు చేయాలి బిసి సంక్షేమ సంఘం నాయకుల డిమాండ్

*జగిత్యాల,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన బిసి ముఖ్య నాయకుల సమావేశంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతిరావుపూలే వారి సతీమణీ సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటు చేయాలని బిసి సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇంతవరకు మహాత్మా జ్యోతిభాపూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాల ఏర్పాటు చేయలేదని,జగిత్యాలను జిల్లాగా ప్రకటించి 7 ఏళ్లు గడుస్తున్నా,ఇంతవరకు విగ్రహాల ఏర్పాటుకు నోచుకోలేదని,గతంలో జిల్లా ఇంచార్జీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విగ్రహాల ఏర్పాటుకు హామీ



ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఏర్పాటు ప్రక్రియ ప్రారంభం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కావున ప్రభుత్వం వెంటనే స్పందించి వారి విగ్రహాలు ఏర్పాటును కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు చేయాలని జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం మహాత్మా జ్యోతి బాపూలే, సావిత్రిబాయి పూలే జయంతి, వర్ధంతి ఉత్సవాలు జరిగినప్పుడు మాత్రమే నామ మాత్రంగా నిధులు కేటాయించి, కమిటీలు ఏర్పాటు చేసి,ఉత్సవాలు మమ అనిపిస్తున్నారు కానీ జగిత్యాల జిల్లా కేంద్రంలో మాత్రం పూలే దంపతుల శాశ్వత విగ్రహాలు ఏర్పాటు చేయడం లేదని వారు వాపోయారు.జగిత్యాల జిల్లా కలెక్టర్‌లకు ఈ విషయంపై ప్రతి సంవత్సరం వినతిపత్రం సమర్పించినా ఇప్పటివరకు కనీసం స్పందించలేదని,ఏళ్లు గడుస్తున్నా ఏ ఒక్కరు కూడా పట్టించుకోవడం లేదని అన్నారు.కావున ఇప్పటికైనా ప్రభుత్వం ఆ మహనీయుల విగ్రహాలు జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.ఈ కార్యక్ర మంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ,రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు అలిశెట్టి ఈశ్వరయ్య,చింతల గంగాధర్,బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సీపతి రమేష్,బిసి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్ బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## భక్తిశ్రద్దలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

*జగిత్యాల,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలోని వివిధ క్రైస్తవ దేవాలయాల్లో శుక్రవారం నాడు గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు.పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులతో క్రైస్తవ దేవాలయాలు కిక్కిరిపోయాయి.భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా సిలువపై పలికిన ఏడు మాటలు ధ్యానించారు.ప్రత్యేక భక్తి గీతాలు ఆలపించారు.పాపులను రక్షించడం కోసమే యేసు క్రీస్తు సిలువపై ప్రాణత్యాగం చేసారని సిఎస్ఐ చర్చి పాధర్ జీవరత్నం పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని హెబ్రోను,యేసు రక్తం తదితర క్రైస్తవ మందిరాల్లో శుభ శుక్రవారం వేడుకలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు.

## బండి సంజయ్‌కు స్వాగతం పలికిన భాజపా శ్రేణులు

*ఎండపల్లి,ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు,కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ ఇటీవల పదవ తరగతి హిందీ ప్రశ్న పత్రం లీకేజి అభియోగంపై అరెస్టు అయి జైలుకు వెళ్లారు.కాగా గురువారం రాత్రి బండి సంజయ్‌కు బెయిల్ లభించింది.శుక్రవారం మధ్యాహ్నం సంజయ్ కుమార్ కరీంనగర్ నుంచి విడుదల అయ్యారు.భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా ఉపాధ్యాక్షుడు రాజారాంపల్లి ఎంపిటిసి గాజుల మల్లేషం,భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్‌కుమార్‌కు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ కార్యక్ర మంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అనేకమంది భాజపా నేతలు,కార్యకర్తలు,అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బిసి సంఘం జగిత్యాల జిల్లా మహిళ అధ్యక్షులుగా గంగం జలజ

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లాలో బిసి సంక్షేమ సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజాల శ్రీనివాస్‌గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు బ్రహ్మండబేరి నరేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి భూమి రమణలు,బిసి మహిళ సంఘం జిల్లా,పట్టణ కమిటీని ప్రకటించడం జరిగింది.జిల్లా బిసి మహిళ సంఘం అధ్యక్షులుగా గంగం జలజ,జిల్లా ఉపాద్యాక్షులుగా ముసిపట్ల శైలజలను, పట్టణ బిసి మహిళ అధ్యక్షురాలిగా మోగులోజి విజయ, ఉపాద్యాక్షురాలుగా సాతరపు పద్మ,నగూరి స్వప్న,కార్యదర్శిలుగా బొమ్మడి పావని,నన్నే విజయలక్ష్మి,నగూరి రజనీలను నియమించడం జరిగింది.

## మహానీయుల జయంతి వేడుకలను ఘనంగా జరుపుకుందాం

*మంథని - ప్రభాతవార్త*



మహానీయుల జయంతి వేడుకలను ఈనెల 9 ఆదివారం మంథని పట్టణలో ఘనంగా నిర్వహించుకోవటానికి అందరు ముందుకు రావాలని మంథని విద్యార్థి యువత అద్యక్షుడు కొండేల మారుతి అన్నారు. శుక్రవారం మంథని అంబేడ్కర్ చౌరస్తాలో ఈ వేడుకలకు సంబంధించిన ఉత్సవాల పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 4న జగ్జీవన్‌రాం, 11న జ్యోతిరావు ఫూలే, 14న అంబేడ్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని మహానీయుల అభిమానుల సౌకర్యం కోసం ఈనెల 9 ఆదివారం మంథని పట్టణంలోని ఫ్రెండ్స్‌క్లబ్‌లో ఈ జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకలను మహానీయుల అభిమానులు అందరు పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామడుగు మారుతీరావు, మేడగోని రాజమౌళిగౌడ్, బుచ్చయ్యగౌడ్, సర్వర్, మారుపాక రమేశ్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి చల్లా పరామార్శ

*మంథని రూరల్ - ప్రభాతవార్త*

మంథని పట్టణంలోని బిఆర్ఎస్ నాయకడు మాచిడి సత్యానారాయణగౌడ్ తల్లి మాచిడి కిష్టక్క ఇటీవల మృతిచెందగా ఆదివారం దశదినకర్మ సందర్బంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి పరామార్శించారు. ఈ సందర్బంగా మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.





మెటుపల్లి వార్త

# ఆశేష జనవాహిని మధ్య మాజీ ఎమ్మెల్యే అంతిమయాత్ర

## -ఆకాశాన్నంటిన అభిమానుల, కార్యకర్తల రోదనలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మాజీ ఎమ్మెల్యే, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది, కా ంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమిరెడ్డి రాములు గుండెపోటుతో మృతిచెందగా పట్టణంలోని ఆయన నివాసం నుండి ఆశేష జనవాహిని మధ్య అంతిమయాత్ర



శుక్రవారం జరిగింది. పట్టణం నుండి ర్యాలీగా వెంకట్రావు పేటకు ఆయన పార్థీవ దేహాన్ని తీసుకువెళ్ళి కుటుంబ సభ్యులు అక్కడ



అంత్యక్రియలు నిర్వహించారు. కాగా అంతిమయాత్రలో వేలాది మంది ఆయన అభిమానులు, అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్య కర్తలు, ప్రజలు, వ్యాపారస్థులు తరలివచ్చి నివాళు లర్పించారు. ఆయన అభిమానుల, కార్యకర్తల రోదనలు అక్కడున్న ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించాయి.

**అంత్యక్రియల్లో పాల్గొన్న పాల్గొన్న ప్రముఖులు...**

మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు అంత్యక్రియల్లో శుక్రవారం పలువురు ప్రముఖులు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు. సీనియర్ నాయకుడు కే.కేశవరావు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జడ్పి చైర్‌పర్సన్ వసంత, నాయకులు ఆది శ్రీనివాస్, తుల రాజేందర్, జువ్వాడి నర్సింగరావు, మృత్యుంజయ్, జువ్వాడి కృష్ణారావు, తదితర నాయకులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కాగా స్వచ్చందంగా కళాశాలలు బంద్ పాటించగా, వ్యాపారస్థులు స్వచ్ఛందంగా అంత్యక్రియలు



అయ్యే వరకు దుకాణాలు బంద్ పాటించారు.

# పిహెచ్‌సిలో సిపిఆర్‌పై శిక్షణ కార్యక్రమం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మల్లాపూర్ డా.వాహిని ఆధ్వర్యంలో ఎఎన్ఎంలకు, ఆశాలకు, సిబ్బందికి సిపిఆర్‌పై శిక్షన కార్యక్రమంను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లాల అంజిత్‌రెడ్డి సిబ్బందికి శిక్షణ ఇస్తూ సిపిఆర్ (కార్డియో పల్మనరి రిజిస్ట్రేషన్) ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కల్గి ఉండాలన్నారు. ఇటీవల కాలంలో గుండెపోటు మరణాల సంఖ్య పెరిగిందని తీవ్రమైన గుండెపోటుకు గురైనప్పుడు శరీరంలో రక్తం ఆక్సిజన్ సరఫరా ఆగిపోతుందన్నారు. ఈ పరిస్థితుల్లో సిపిఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని సూచించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సిబ్బందికి సిపిఆర్‌పై శిక్షణ ఇస్తుందని దీనిపై ప్రజలకు కూడా అవగాహన కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఇందిరా, గోదావరి, స్టాఫ్ నర్సు రమ్యకృష్ణ, సుమలత, ఎల్‌టి ఉమాదేవి, ఎంఎల్‌హెచ్‌పిలు సునంద, ఎల్‌టి ఉమాదేవి, ఎంఎల్‌హెచ్‌పి సునంద, దేవి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎఎన్ఎంలు, ఆశాలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అధికారికంగా జరపాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ప్రపంచ మేధావి, మానవహక్కుల ప్రదాత, భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క జయంతి ఉత్సవాలను జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అధికారికంగా జరపించాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర రమేష్ ప్రభుత్వాను డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆయా గ్రామాలలో గ్రామ పంచాయితీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు రంగులు వేయించి జయంతి కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర నడిబొడ్డున ఏర్పాటు చేసి ఇట్టి 132వ జయంతి సందర్భంగా విగ్రహ ఆవిష్కరణ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావులకు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకులు శ్రీనుబాబు పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

కాంగ్రెస్ నాయకులు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ముత్తారం మండలంలోని ఒడేడు గ్రామాన్ని శుక్రవారం సందర్శించారు. గ్రామానికి చెందిన బిక్కినేని బీమ్ రావు, కట్ల శ్వేత, నరాల అపర్ణ ఇటీవల మరణించగా వారి కుటు ంబాలను



పరామర్శించారు. ముందుగా మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు చొప్పరి సదానందం తదితరులున్నారు.

# ఇంటింటా తెలుగుదేశం పార్టీ కార్యక్రమంను విజయవంతం చేద్దాం

## -నియోజకవర్గ టిడిపి ఇంచార్జి మానుక ప్రవీణ్‌కుమార్

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఇంటింటా తెలుగుదేశం పార్టీ కార్యక్రమంను విజయవంతం చేద్దామని కోరుట్ల నియోజకవర్గ టిడిపి ఇంచార్జి మానుక ప్రవీణ్‌కుమార్ కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం మండలంలోని కుస్తాపూర్, సిరిపూర్ గ్రామాలలో ఇంటింటా తెలుగుదేశం పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ఇంచార్జి మాట్లాడుతూ టిడిపి హాయంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టామని మళ్ళీ టిడిపి పార్టీ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. గతంలో టిడిపి ప్రభుత్వం ఇచ్చిన రెండు రూ.లకు కిలో బియ్యం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, జనత వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, హైదరాబాద్ రాజధానిగా ప్రపంచ పటంలో గుర్తింపు, స్లాబుపై కరెంట్, జన్మభూమి కార్యక్రమం, డ్వాక్రా గ్రూప్స్ వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన టిడిపి ప్రజలలో చిరస్థాయిగా అలాగే ఉందన్నారు. టిడిపి రథసారథి చంద్రబాబు నాయుడు ఆశిస్సులతో రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఇంటింటా టిడిపి కార్యక్రమంను ప్రజలు ఆదరిస్తున్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండలాధ్యక్షుడు సాదుల్లా, పట్టణాధ్యక్షుడు మాదవరెడ్డి, నాయకులు వెంకటేశం, రాజు, గణేష్, శ్రీనివాస్, మారుతి, రాజేందర్, సాయిలు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ రెడ్డి దంపతులకు పెండ్లీ రోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం పోత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ కోమల శ్రీనివాస్ రెడ్డి దంపతులకు పెండ్లీ రోజు సందర్భంగా వారికి బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెండ్లీ రోజు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఇలాంటి పెండ్లీ రోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కావేటి రాజు యాదవ్, నాయకులు ఆకుల మహేందర్, యూత్ అధ్యక్షులు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్, గుండేటి మధు యాదవ్, పోతుగంటి రాజు గౌడ్, తెలుసూరి కొమురయ్య యాదవ్, ఆరెల్లి మొండయ్య గౌడ్, కోట నిరంజన్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, గుండేటి అరవింద్ యాదవ్, పోతర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఉచిత మంచినీటి సరఫరా కార్యక్రమంను ప్రారంభించిన ఎమ్మెల్యే

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని ముత్యంపేట్ గ్రామంలో రాష్ట్ర యువ నాయకుడు డా.కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత మంచినీటి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో మంచినీటి ఎద్దడి నివారణ గురించి ముందుకు వచ్చిన మండల నాయకుడు గంగనర్సయ్యను అభినందించారు. అలాగే ప్రజలకు స్వచ ్ఛందంగా సేవ చేసినందుకు ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అన్ని వేళలా సహాయ సహకారాలందించుటకు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బోర్‌వెల్ నిర్మాణానికి ఎంపిపి భూమి పూజ

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని కనపర్తి గ్రామంలో బోర్‌వెల్ నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధుల మంజూరు కాగా శుక్రవారం ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ముఖ్య అతిధిగా హజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... 14,15 వ ఆర్థిక సంఘం నిధుల ననుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పటినప్పటి నుండి గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పల్లె ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టి 80 లక్షల నిధుల నుండి ప్రతి గ్రామంలో నీటి సదుపాయం, మురికి కాలువల నిర్మాణం, వీధి దీపాలు మొదలగు పనులను మొదటగా కనపర్తిలో ప్రారంభించామన్నారు. మండలంలో 18 బోర్లు వేయడం జరుగుతుందన్నారు. గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న సర్పంచులు, ఎంపిటిసిలను కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచులు, ఎంపిటిసిల సహకారంతోనే ఉత్తమ అవార్డు అందుకున్నవి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడికౌశిక్ రెడ్డి సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధిలో తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, ఎంపిటిసి మోరే స్వామి, ఘన్ముకుల ఎంపిటిసి సంజీవ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు వీరారెడ్డి, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, సర్పంచ్ బండారి ముత్తయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం..రమణీయం...రాములోరి రథోత్సవం

**- రథోత్సవంలో పాల్గొన్న భక్తులు**

*గంభీరావుపేట, ప్రభాతవార్త :*



గోవిందా గోవింద గోవింద నామస్మరణ మార్మోగింది. గంభీరావుపేట మండల కేంద్రంలో శ్రీసీతారామచంద్రస్వామి రథోత్సవం శుక్రవారం కమనీయం రమణీయంగా అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరిగింది. శ్రీరామనవమి నుండి మొదలైన తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరిరోజు ఆలయం నుండి బయలుదేరిన స్వామివారిని రథముపై సీతారాం బజార్ పురవీదుల గుండా ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి రథోత్సవంలో పాల్గొని మంగళహారతులు కట్నకానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వేలాది మంది భక్తులు రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రథోత్సవం పురస్కరించుకుని ఆలయం పరిసరాల్లో పలు దుకాణాలు వెలిశాయి. గ్రామంలో జాతర సందడి నెలకొంది. రథోత్సవం తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. దారి పొడగునా రథోత్సవం ముంగిట డోల్ వాయిద్యకారులు చేసిన విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి.




## మోడీకి సెగ తగిలేలా మహాధర్నా విజయవంతం చేయాలి

*రామగిరి, ఏప్రిల్07, ప్రభాతవార్త*



నేడు రాష్ట్రంలో పర్యాటించనున్న మోడీకి సెగ తగిలేలా టీబజీకేఎస్ ఆధ్వర్యంలో గోదావరిఖని పధాన చౌరస్తా వద్ద మహాధర్నాను విజయవంతంగా నిర్వహించాలని ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య పిలుపునించారు. వివరాల్లోకి వెళ్ళితే శుక్రవారం ఏఎల్పి గని ఆవరణలో ఫిట్ సెక్రటరీ దాసరి మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గౌతం శంకరయ్య పాల్గోన్ని మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి అనుంబధంగా కొనసాగుతున్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సింగరేణి ప్రైయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తుందన్నారు. అందులో భాగంగా నేడు గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద మహాధర్నాను టీబిజీకేఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈమహాధర్నాలో ఏరియాలోని కార్మికులు అధిక సంఖ్యలో నిర్వహించి ఈధర్నా సెగ మోడీకి తగిలేలా ఉండే విధంగా నాయకులు కృషి చేయాలన్నారు. అలాగే కేంద్రం విధానాలు సింగరేణి ప్రైయివేట్ పరం కాకుండా, అదే విధంగా బొగ్గు గనుల ప్రైయివేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేయాలన్నారు. అప్పుడు అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిగా విరాజిల్లుతుందన్నారు. ఈసమావేశంలో ఏఎల్పి గని కార్మికులు, టీబీజీకేఎస్ నాయకులు తదితరులున్నారు.

## వడి వడిగా పదవ డబుల్ బెడ్‌రూం ఇంటి నిర్మాణ పనులు

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*



మండలంలోని తుర్కపల్లి గ్రామంలో మంత్రి కేటిఆర్ సహకారంతో సొంత జాగాలో ఇల్లు కట్టుకోవడానికి 25 మంది లబ్ధిదారులు ఎంపిక కాగా సర్పంచ్ కాషోల్ల పద్మ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పదవ నూతన డబుల్ బెడ్‌రూం ఇల్లు స్లాబ్ నిర్మాణ పనులను టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రోడ్డ బాల్ లక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రోడ్డ దేవదాస్, మంత్రి కేటిఆర్, ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంపిపి జనగామ శరత్‌రావు, జడ్పీటీసీ గుండం నర్సయ్యా, మండల రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బాలయ్యా, రాజనర్సు, బాలకిషన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠధామం రోడ్డులో కంకర రాళ్ళతో ప్రజలకు ఇబ్బందులు

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*



మండలంలోని పోతుగల్ గ్రామ స్మశాన వాటికను లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించారు. అనంతరం వైకుంఠ ధామం గేటు నుండి లోపలి వరకు సీసీ రోడ్డు వేయాలనే సదుద్దేశ్యంతో గ్రామంలో రోడ్డు వెడల్పు చేసి సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేయడం కోసం తారు రోడ్డును తవ్వినప్పుడు వెలువడిన కంకరను స్మశాన వాటిక గేటు నుండి లోపలి వరకు రోడ్డుగా పోసి వదిలేశారు. నెలలు గడుస్తున్నా స్మశాన వాటికలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టక పోవడంతో కంకర రాళ్ళపై నడుస్తూ స్మశాన వాటిక లోపలికి వెళ్ళడానికి ప్రజలు ఇబ ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి త్వరగా స్మశాన వాటిక లోపల సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## వాతావరణంలో మార్పులతో రైతుల గుండెల్లో గుబులు

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

మండలంలోని రైతులు ఎప్పటికప్పుడు వాతావరణంలో వస్తున్న మార్పులు చూసి రైతుల గుండెల్లో గుబులుతో నరపాణాలు అరచేతిలో పెట్టుకొని ఆకాశంవైపు చూస్తూ నిస్సహాయకులుగా ఉండిపోతున్నారు. చెట్టు నిండా కాత కాసిన మామిడి తోటలు, పలు రకాల తెగుళ్ళ నివారణకు ఎంతో ఖర్చుకు ఓర్చి రసాయనాలను పిచికారి చేసుకొని వరిపంటలు కాపాడుకఉంటే పదిహేను రోజుల క్రితం కురిసిన వడగండ్ల వానకు సగానికఇ పైగా పంటలు నష్టపోయామని బాధపడి కాస్త ఊరట చెందుతున్న వేళ మళ్ళీ వాతావరణంలో మార్పులు ఏర్పడడంతో చెడగొట్టు వానలు పడి ఉన్న పంట కాస్త కూడా మళ్ళీ వర్షార్పణం అవుతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## తిరుమల నర్సింగ్ హోంలో ఉచిత వైద్య శిబిరం

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని తిరుమల నర్సింగ్ హోంలో శుక్రవారం రోజున ఎముకలు, కీళళ్ళ వైద్య నిపుణులు డాక్టర్ జి.రాజేశ్వర్ చౌదరి ఎంబీబీఎస్, ఎంఎస్ ఆర్థో ఉస్మానియా, క్రిటికల్ కేర్ అనుభవజ్ఞులు వారి సేవలను పేషెంట్లకు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా కీళ్ళ నొప్పులు, ఎముకల వ్యాధులు గూర్చి పేషెంట్లకు అవగాహన కల్పించారు. ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే డాక్టర్ ఎర్రవెల్లి చంద్రశేఖర్ డాక్టర్ అనురాధ దంపతుల సూచనల మేరకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సదుపాయాలతో ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను పట్నం వెళ్ళే అవసరం లేకుండా ముస్తాబాద్ పట్టణంలోనే అతి తక్కువ ఖర్చుతో ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజలకు అందుబాటులోకి తేనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల తొమ్మిదవ తేదీ ఆదివారం రోజున మూత్రపిండాల వ్యాధి నిపుణులు డాక్టర్ శివకుమార్ ఎంబీబీఎస్, ఎంఎస్, ఎంసీహెచ్ వారు పేషెంట్లకు అందుబాటులో ఉంటారని ఇట్టి సదవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## ఉద్యమాలలో కార్మికులు భాగస్వామ్యం కావాలి

**- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



బిఎంఎస్ నిర్వహించే ఉద్యమాలలో కార్మికులు భాగస్వామ్యులు కావాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య పిలుపునిచ్చారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1వ గనిపై శుక్రవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ జోక్యం విచ్చలవిడిగా జరుగుతున్న ప్రైవేటీకరణ, భూగర్భ గనుల మూసివేత, డిపార్ట్‌మెంట్‌ల ఎత్తివేత, ఆసుపత్రుల ప్రైవేటీకరణ, సెక్యూరిటీ పారామెడికల్ సిబ్బంది, అడ్మినిస్ట్రేటీవ్ కార్యాలయాలలో కాంట్రాక్టీకరణను అడ్డుకునేందుకు ఉద్యమాలు చేపడుతామని, దీనిలో కార్మికుల భాగస్వామ్యం అవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై.సారంగపాణి, ఆకుల హరిణ్, మాదాసు రవీందర్, బోడకుంట రాజేశం, పోతరాజు భాస్కర్, ఆరెల్లి వెంకట రాజం, బైర శ్రీనివాస్, జి.నర్సింహులు తదితరులున్నారు.

## పని వేళలు మార్చాలని వినతి

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



వేసవి ఎండల దృష్ట్యా సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో కాంట్రాక్టు కార్మికులకు పని వేళల్లో మార్పులు చేయాలని ఏరియా జిఎంకు విన్నవిస్తూ అధికారులకు శుక్రవారం ఐఎఫ్‌టియు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే పని వేళల్లో మార్పులు చేయాలని ఈ వినతి ద్వారా కోరారు. వినతి అందించిన వారిలో నాయకులు బి.అశోక్, డి.బుచ్చమ్మ, వి.రాయనర్సు, బండ పద్మ, నిర్మల, ఎం.లింగయ్యా, ఈ.గట్టయ్య ఉన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన నాయకులు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



బెయిల్‌పై జైలు నుంచి విడుదల అయిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ని బిజెపి సీనియర్ నాయకులు వడ్డెపల్లి రాంచందర్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, పల్లికొండ నర్సింగ్, బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి సాగర్ రాజు శుక్రవారం కలిశారు. కరీంనగర్‌లోని ఆయన నివాసం వద్ద ఎంపీ బండి సంజయ్‌ను కలిసి శాలువా కప్పి వారు సన్మానించారు.

# గోదావరిఖనిలో నేడు ఎమ్మెల్యే మహా ధర్నా

**- సింగరేణి ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్**
**- మాట తప్పిన ప్రధాని మోడీ - నిరసనగా కార్మికుల తిరుగుబాటు**
**- ఉదయం నుంచి సాయంత్రం వరకు చౌరస్తాలో నిరసన దీక్ష**
**- పాల్గొననున్న మంత్రి కొప్పుల ఈశ్వర్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ప్రైవేటీకరణ కుట్రలపై బిఆర్ఎస్ ఆధ్వర్యంలోని కేంద్రంలోని బిజెపి సర్కారుపై మరోమారు జంగ్ సైరన్ పూరించనున్నామని, రాష్ట్ర మంత్రి వర్యులు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు ఈ నెల 8న ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు యుద్ధ బేరి మహాధర్నా నిర్వహించనున్నామని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణిని పూర్తిగా ప్రైవేటీకరించి, చేతుల దులుపు కోవాలన్న కుట్రలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. తాజాగా సింగరేణిలోని బొగ్గు గనుల వేలానికి కేంద్రం మరోసారి నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికులతో కలిసి ఈ నెల 8న శనివారం, ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో భారీ స్థాయిలో యుద్ధ బేరి మహాధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం సింగరేణి ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఆపాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కేంద్రానికి అనేకమార్లు విజ్ఞప్తి చేసినా, కేంద్రం మాత్రం కుట్ర పూరితంగా గనుల వేలం ప్రక్రియను మరోసారి తెరపైకి తీసుకు వచ్చిందని అన్నారు. ఇప్పటికే పలు మార్లు గనులను వేలం వేసే ప్రయత్నం చేసినప్పటికీ ప్రైవేట్ కంపెనీల నుంచి ఎలాంటి స్పందన రాలేదని, మరోవైపు ఇవే గనులను నేరుగా సింగరేణికి కేటాయించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ పలుమార్లు కోరినా, కేంద్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అటు సింగరేణి కార్మికులు, ఇటు తెలంగాణ ప్రజలు సైతం ఏక కంఠంతో సింగరేణి కోసం ప్రత్యేకంగా గనులు కేటాయించాలని కోరుతున్నా పట్టించుకోకుండా మరోసారి సత్తుపల్లి బ్లాక్ 3, శ్రావణపల్లితోపాటు మరో గనిని వేలం కోసం కేంద్రం మరోసారి నోటిఫికేషన్ ఇచ్చిందని అన్నారు. మార్చి 29 నుంచి మే 30 వరకు ఈ గనులకు వేలం ప్రక్రియను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి ప్రైవేటీకరణపై కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గకుంటే జంగ్ సైరన్ మోగిస్తామని, మరో ప్రజా ఉద్యమం నిర్మిస్తామని హెచ్చరించారు. బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ ఆగాలంటే జంగ్ సైరన్ మోగాల్సిందేనని, సింగరేణి కార్మికులు, వారి కుటుంబాలు కదన రంగానికి కదలి వచ్చి, యుద్ధ బేరి మహాధర్నాను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే చందర్ పిలుపునిచ్చారు.



# అర్ధరాత్రి గ్రంథాలయంలో ఆర్జీ3లోని ఐఎన్‌టీయూసీ అసంతృప్తులకు ఎర

**రామగిరి, ఏప్రిల్ 07, ప్రభాతవార్త:** మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా పరిధిలోని రాణి రుద్రమదేవి క్రీడ ప్రాగణంలోని గ్రంథాలయం అది. ఈగ్రంథాలయంలో ఆర్జీ3లోని ఐఎన్‌టీయూసీని అంతం చేయడానికి గుర్తింపు సంఘం నాయకులు ఒకరిద్దరు పక్కాగా స్కెచ్ గీసినట్టు విశ్వసనీయ సమాచారం. అందుకు నిదర్శనమే ఇటీవలే ఓ రోజు...? రాత్రి ఓ...సమయంలో ఏరియాలోని ఐఎన్‌టీయూసీలోని ఒకరిద్దరు ముఖ్య నాయకులతో (వేరే మారో నాయకునితో)...? గుర్తింపు సంఘంలోని ముఖ్యులు.. మూలాకత్.? అయ్యారు. దీంతో ఆర్జీ3 ఏరియాలోని నాయకత్వం అలసత్వంతో రాబోయ్యే రోజుల్లో ఏరియాలో యూనియన్ బలోపేతం దేవుడెరుగు అనే అనుమానాలు పలువురి కార్మికుల నోళ్ళల్లో నానుతుంది. అయితే ఇటీవలే ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షునిగా కోట రవీందర్‌రెడ్డిని, సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ప్రకటించారు. అయితే ఈ నిర్ణయం రోజే ఓ కథనం కూడా ప్రచురించడం జరిగింది. ఈ కథనంలోని సారాశంను, యూనియన్ ముందు భవిష్యత్ దృష్టిలోకి తీసుకొని పరిశీలించలేదని కార్మికుల్లోంచి ఓ..అభిప్రాయం వెలువడుతుంది. పై నాయకత్వం ఉపాధ్యక్షుని ఎన్నికకు గత కొద్ది రోజుల ముందు షెడ్యూల్ ఇస్తే కొత్త వారు ఆసక్తితో ముందుకు వాచ్చేవారని వినికిడి. ఈ అవకాశం దొరకలేదని అనుకుంటున్నారు. దీంతో మూడోసారి కూడా ఆయననే ప్రకటించడం పట్ల యూనియన్ నాయకత్వంపై, ఏరియాలో పలువురు కార్మికులు, యూనియన్‌లోని పలువురు..అసంతృప్తిగా యూనియన్‌పై ఉన్నారని వినిపిస్తుంది. దీంతో పాటు యూనియన్‌లో సీనియర్ నాయకులకు పదవులు ఇవ్వకుండా, కొత్తవారికి పదవులు కట్టబెటం జరుగుతుందని గుసగులు వినిపిస్తున్నాయి. అలాగే యూనియన్‌లో గతంల్లోంచి ఒటెంద్దు పోకడలు.? ఏకపక్ష నిర్ణయాలు.? క్రమశిక్షణ కోల్పోతుందని దీంతో ఐఎన్‌టీయూసీలోని పలువరు సీనియర్ నాయకులు అసంతృప్తిగా ఉన్నారని తెలుస్తుంది. దీనిని గుర్తింపు సంఘం నాయకులు గత కొద్ది రోజులుగా గ్రహిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. అదే విధంగా వచ్చే ఎన్నికల్లో రాజకీయంగా ఎంపిటిసీ, ఎమ్మెల్యే టికెట్లను ఆశించి ఐఎన్‌టీయూసీ యూనియన్‌లోని స్థానిక, పై ముఖ్య నాయకులు పని చేస్తున్నారే తప్పా ఏరియాలోని కార్మిక హక్కులను సాధించడంలో విఫలమైయ్యారని గుర్తింపు సంఘం నాయకులు, కార్మికులు కూడా వివిధ సందర్భాల్లో అంటుకుంటున్నారు... అయితే ఐఎన్‌టీయూసీలోని అసంతృప్తితో కొనసాగుతున్న వారిని గుర్తింపు సంఘంలోని ప్రముఖులు ఆసరాగా చేసుకుంటూ ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని భావిస్తున్నారు. దీంతో వచ్చే కార్మిక ఎన్నికల వరకు తమకు ఎదురు లేకుండా ఏరియాలోని ఐఎన్‌టీయూసీని అంతం చేయడానికి అసంతృప్తులకు ఎర వేసి చాప కింద నీరు ప్రయత్నాలు జోరుగా చేస్తున్నారని దీనికి నిదర్శనమే అర్ధరాత్రి... గ్రంథాలయంలోని మూలకత్.? అని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. ఇక ఇటీవలే జరిగిన మూడోసారి ఎన్నికతో ఆర్జీ3లోని ఐఎన్‌టీయూసీ గత చరిత్ర ముగుస్తదా.? అనే అనుమానం పలువురు కార్మికుల్లోంచి చాటుమాటుగా వినపడుతుంది. లేకా ఇప్పటికైనా యూనియన్‌లోని పై నాయకత్వం ఏరియాలోని ముఖ్య నాయకత్వంలో చేర్పులు మార్పులు చేసి ఏరియాలో ఐఎన్‌టీయూసీకి పునర్‌వైభవంకు కృషి చేసే నాయకునికి సముచిత స్థానం కల్పించడపై పునర్ పరిశీలన చేస్తారో.? కార్మికలోకం ఈ దిశగా ఆసక్తిగా ఎదురుచూస్తుంది.






# ఘనంగా ప్రపంచ ఆరోగ్యదినోత్సవం

**- నడకతో ఆరోగ్యం డాక్టర్ బంగారి స్వామి రజనీ ప్రియదర్శిని**

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త :** నిరుపేదలు అధికంగా ఉన్న భారత సమాజంలో ప్రజారోగ్యం ఓ పెద్ద సమస్యగా నిలవడం జరుగుతున్నదని, ప్రభుత్వాలు, ప్రైవేట్ అసుపత్రులు చవకైన వైద్యాన్ని అందుబాటులో ఉంచటానికి ప్రయత్నిస్తున్నారని నగర మేయర్ వై సునిల్‌రావు అన్నారు. శుక్రవారం 73వ ప్రపంచ ఆరోగ్య దినం సందర్భంగా నగరంలోని ప్రముఖ రెనీ ఆసుపత్రి, శాతవాహన లయన్స్ క్లబ్‌ల సంయుక్త నిర్వహణలో ఏర్పాటుచేసిన ఆరోగ్యం కోసం నడక అనే నినాదంతో జరిగిన ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ వైద్య సేవలు మారుమూల ప్రాంతాల ప్రజలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన వైద్యాన్ని చవకగా కరీంనగర్‌లోని రెనీ అసుపత్రి అందిస్తున్నదని, ప్రజలు వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రపంచ ఆరోగ్య దినం సందర్భంగా అందరికీ ఆరోగ్యం నినాదంతో వైద్యసేవలు, ఆరోగ్య పరిరక్షణ అవగాహన కార్యక్రమాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని గుర్తు చేశారు. రెనీ ఆసుపత్రి యాజమాన్యం పేదల పక్షపాతులుగా ఉచిత కీళ్ళ మార్పిడి ఆపరేషన్లు, ఉచిత వైద్యశిబిరాల నిర్వహణ తరుచుగా చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెనీ ఆసుపత్రి వైద్యులు డా:రవీంద్రాచారి, డా: మునీష్‌బాబు, డా: దినకర్, డా: యుగంధర్, డా: నిఖిల్ లక్ష్మణ్, డా: దీక్షత్ బొజ్జ, డా: దామోదర్‌రెడ్డి, డా: కృష్ణారెడ్డి, లయన్స్‌క్లబ్ డా: బుర్ర మధుసూధన్‌రెడ్డి, మనోహరచారి, మేకల అరవిందరావు, నర్సింగారావు, మహేందర్, సత్యనారాయణ, కోట సత్యం, డా: లక్ష్మారెడ్డిలతో పాటు 200మంది ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు.




# గంభీరావుపేటకు డిడియుపి ఎస్విపి పురస్కారం

**- స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాల విభాగంలో దేశంలో మూడోస్థానం**
**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి హర్షం**



**గంభీరావుపేట, ప్రభాతవార్త :** జాతీయ పంచాయతీ అవార్డుల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా మరోసారి సత్తా చాటింది. దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట ఎంపికైంది. స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాల విభాగంలో రాజన ్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటకు దేశంలో మూడోస్థానం చేజిక్కించుకుంది. గంభీరావుపేట గ్రామపంచాయతీతో పాటు మొత్తం 27 అవార్డుల్లో 8 పురస్కారాలను తెలంగాణ పల్లెలు కైవసం చేసుకున్నాయి.

**ఇదే స్ఫూర్తితో పనిచేయాలి : జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది కృషి ఫలితమే అవార్డులు సాధ్యమైనట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జంయతి అన్నారు. ఇందులో భాగస్వామ్యమైన ప్రతిఒక్కరికి అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పనిచేయాలని కోరారు. గ్రామీణాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం దార్శనికతకు అవార్డులే నిదర్శనం అన్నారు. రాష్ట్ర మంత్రి మార్గదర్శనం పంచాయితీ పాలకవర్గం ప్రత్యేక చొరవ, అధికారులు, సిబ్బంది కృషివల్లే స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాల విభాగంలో దేశంలో గంభీరావుపేటకు మూడోస్థానం వచ్చిందన్నారు. భాగస్వామ్యమైన ప్రతిఒక్కరికి అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# జాతీయస్థాయి అవార్డుకి ఎంపికైన సుల్తాన్‌పూర్ గ్రామపంచాయతీ





**ఎలిగేడు,ప్రభాతవార్త :** జాతీయస్థాయికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎనిమిది గ్రామపంచాయతీలకు కేంద్రం అవార్డులను ప్రకటించింది.ప్రతి ఏటా ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం పురస్కరించుకొని వివిధ కేటగిరీలలో ఉత్తమ పనితీరు సాధించిన గ్రామపంచాయతీలకు అవార్డు ప్రధానం చేస్తారు. ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామపంచాయతీకి క్లీన్ అండ్ గ్రీన్ కింద జాతీయస్థాయిలో ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల సమన్వయంలో గ్రామ సర్పంచి ఆర్షనపల్లి వెంకటేశ్వరావు పట్టుదలతో గ్రామాన్ని రంగాల్లో అభివృద్ధి పరచారు. స్వచ్ఛభారత్ రైతు వేదిక నిర్మాణం నూతన గ్రామపంచాయతీ నిర్మాణం గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ కనబరచడంతో మొదటి కేటగిరీ కింద ఎంపికైంది. ఎంపికైన గ్రామపంచాయతీకి 50 లక్షల ప్రైస్ మనీ కేంద్రం అందించనుంది. పెద్దపల్లి జిల్లాలో ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామపంచాయతీ జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల జిల్లా అధికారులు మండలాధికారులు, ప్రజాప్రతినిధులు సర్పంచి అర్సనపల్లి వెంకటేశ్వరరావుకు అభినందనలు తెలుపుతున్నారు.

# నాటిన ప్రతి మొక్కరు నీరందించాలి

**- కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్**

**మెట్‌పల్లిఅర్బన్ - ప్రభాతవార్త:** మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ ఆదేశాల మేరకు పట్టణంలోని వెల్లుల్లరోడ్‌లోని ప్రకృతి వనంలో 110మొక్కలను మున్సిపల్ సిబ్బంది శుక్రవారం నాటారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రకృతి వనంలో నాటిన ప్రతి మొక్కకు ప్రతిరోజు నీరందించాలన్నారు. విరిగిపోయిన చెట్లను తొలగించి వాటి స్థానంలో కొత్త మొక ్కలను నాటాలన్నారు. ప్రతి మొక్కకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళలలో నీరందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజిబ్, జనార్ధన్, వర్క్ ఇన్స్‌పెక్టర్‌లు శేఖర్, మహేష్, సృజన్, ఆశోక్, హరితహారం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సమక్షంలో గులాబీ గూటికి చేరిన కర్రు



**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** టిడిపి నుంచి మంథని ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన కర్రు నాగయ్య కాంగ్రెస్ నుంచి గులాబీ గూటికి చేరారు. శుక్రవారం కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆదివరహ ప్రాంగణంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో కర్రు నాగయ్య బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ కర్రు నాగయ్యకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంథని నియోజక వర్గంలో 40 ఏళ్లగా ఒకే కుటుంబ పాలన, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో అగ్రవర్ణాల్లోని నిరుపేదలకు జరుగుతున్న అన్యాయాలను గుర్తించిన కర్రు నాగయ్య అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఒకే కుటుంబ పాలనపై పోరాటం చేస్తున్న జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు అండగా నిలవాలే ఆలోచనతో ఇటీవల జడ్పి చైర్మన్‌ను కలిసి పార్టీలో చేరేందుకు సముఖత వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కమాన్‌పూర్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీలో ఆయన చేరారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రికి వినతి



**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగులో డాటా ఎంట్రీ ఆపరేటర్లు (డీఈవోలు)గా విధులు నిర్వహిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ డీఈవోల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌లకు మండల కేంద్రంలోని ఆదివరహ స్వామి ఆలయంలో శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన మంత్రి డీఈవోల సమస్యలను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లి ఉద్యోగ భద్రత కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినతి అందించిన వారిలో సంఘం సభ్యులు సిద్ధ వెంకటేష్, దండె కృష్ణ, రమ్యశ్రీ, రజిత, సతీష్, కార్తీక్ తదితరులున్నారు.

# తుది దశకు చేరిన బద్దిపోచమ్మ నివేదికలు

- 10 కోట్లతో బద్దిపోచమ్మ ఆలయ బోనాల మండపం
- 12 కోట్ల రూపాయలతో బండ్ సుందరీకరణ
- గుడి చెరువులో 2 ఎకరాల్లో నిర్మించే వేద, నృత్య, సంగీత, సంస్కృత కళాశాల ప్లానుల తయారీకి టెంపుల్ డీఈ రఘునందన్‌కు ఆదేశాలు
- ఇదివరకే గుడి చెరువు ప్రాంగణంలో శివార్చన వేదిక నిర్మాణానికి రూ.90 లక్షల కేటాయింపు... నిర్మాణాలకు సిద్ధం
- శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ కోసం రూ.18.50 కోట్లతో సేకరించిన ఎకరం స్థలంలో అధునాతన వసతి సౌకర్యాలతో చేపట్టనున్న బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ నివేదికలు తుది దశకు చేరుకున్నాయి. 10 కోట్ల రూపాయలతో బోనాల మండపం, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపట్టేందుకు ఇప్పటికే నివేదికలు రూపొందించారు. ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు నేడు రాజన్న ఆలయ డి.ఈ రఘునందన్‌తో కలిసి మరోసారి నివేదికలను పరిశీలించారు. చేయవలసిన మార్పులు చేర్పులపై సుదీర్ఘంగా చర్చించారు. భక్తులకు అధునాతన వసతి సౌకర్యాలతో పాటు నిర్వాసితులకు కూడా పూర్తిస్థాయిలో న్యాయం చేసే విధంగా నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. 12 కోట్ల రూపాయలతో బండ్ ఆధునీకరణకు టూరిజంశాఖ ఆధ్వర్యంలో నివేదికలు రూపొందిస్తున్నామని ఆధ్యాత్మికత ఉట్టిపడే విధంగా బండ్ సుందరీకరణ జరపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హైదరాబాదులో రెండు రోజుల తర్వాత బండ్ సుందరీకరణపై సంబంధిత అధికారులతో పూర్తిస్థాయిలో చర్చించి నివేదికలను పరిశీలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నివేదికలు పూర్తయిన తర్వాత మంత్రి కేటీఆర్‌తో పనులు ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నారు. రూ.5 కోట్లతో మిగిలిన స్టేడియం పనులు పూర్తి చేయడానికి సాంఘీక, సంక్షేమ అధికారులతో సమీక్ష జరిపి ఆగస్టు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. గురువారం నాడు మరోమారు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, రోడ్ వైడెనింగ్ పనులకు రెవెన్యూ, హౌసింగ్, ఆర్అండ్‌బి అధికారులతో సుదీర్ఘంగా సమీక్ష జరిపి త్వరలో విధి విధానాలను రూపొందించాలని ఆదేశించారు.

## రామగుండం ప్రజలు సుభిక్షంగా ఉండేలా దీవించాలి

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని తిరుమల శ్రీవారిని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వేడుకున్నారు. శుక్రవారం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే కోరుకంటి చందర దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గం ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని శ్రీనివాసుడు తమకు ప్రసాదించాలని అన్నారు. స్వామివారి దీవెనలతో సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, కొప్పుల ఈశ్వర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అన్నారు. గత ఎన్నికల్లో తనను గెలిపించిన రామగుండం ప్రజల సేవ కోసమే తమ జీవితం అంకితం చేశామని, మరోమారు ప్రజలు తమను ఆశీర్వదించి గెలిపించేలా దీవించాలని వేడుకున్నారు.

# ఆత్మీయ సమ్మేళనాలతో బిఆర్ఎస్ పార్టీ బలమైన శక్తిగా ఎదగాలి

- నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పని చేయాలి
- పార్టీకి కార్యకర్తలే బలం... బలగం - సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలి
- 40 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో చేసింది శూన్యమే
- జిల్లా ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్



**ముత్తారం, ప్రభాతవార్త:** ఆత్మీయ సమ్మేళనాలతో బిఆర్ఎస్ పార్టీ బలమైన శక్తిగా ఎదగాలని, నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పని చేయాలని, సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించి బిఆర్ఎస్ పార్టీ గెలుపునకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం ముత్తారం మండలంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన వారు మాట్లాడారు. 40 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో మంథని నియోజక వర్గంలో చేసింది శూన్యమేనని, ప్రజలు దాన్ని గమనించాలని కోరారు. సిఎం కెసిఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు సాధ్యమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో పథకాలను లబ్ధిపొందని వారు లేరని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించేలా ప్రతీ బిఆర్ఎస్ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిపక్షాలు అనేక ఎత్తుగడలు చేస్తూ బిఆర్ఎస్‌ను బదనాం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని, అలాగే కుట్రలను ధీటుగా ఎదుర్కొవాలని పిలుపునిచ్చారు. పార్టీలో వర్గాలు, గ్రూపు రాజకీయాలకు తావివ్వకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేశారని, ఈ సమ్మేళనాల్లో కార్యకర్తలు తమ కష్టసుఖాలు, పార్టీ పరిస్థితులపై చర్చించుకోవచ్చని ప్రవేశ పెట్టారని తెలిపారు. మండల స్థాయిలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించిన అనంతరం గ్రామ స్థాయిలో నిర్వహించాలని అన్నారు. ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, రైతు బంధు మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు అల్లం తిరుపతి, మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప చంద్రమౌళి, నియోజక వర్గ మహిళా ఇన్‌ఛార్జి అధ్యక్షురాలు గీతాభాయి, సీనియర్ నాయకులు కర్రు నాగయ్య, యూత్ అధ్యక్షులు రావుల సతీష్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ అవసరం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆరోగ్యం పట్ల తగిన శ్రద్ధ అవసరమని సింగరేణి ఆర్జీ 1 ఏరియా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.సుమన్ అధికారులకు, ఉద్యోగులకు సూచించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఆర్జీ 1 జిఎం కార్యాలయం ఆవరణలో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యకరమైన జీవన శైలి విధానాలను పాటించడంలో భాగంలో ఆహారపు అలవాట్లు, వ్యాయామం, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, సిఎంఒఎఐ ప్రెసిడెంట్ పొనగోటి శ్రీనివాస్, ఎస్ఓటుజిఎం ఎం.రామోహన్, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మీనారాయన, జిఎం ఆఫీస్ ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, పర్సనల్ మేనేజర్ సలీం, సీనియర్ పీవో బంగారు సారంగపాణి, శ్రావణ్ తదితరులున్నారు.




## బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు

**మానకొండూర్, ప్రభాతవార్త:** మండలంలోని కొండపల్కల గ్రామంలోని ముదిరాజ్ సంఘం సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ సమక్షంలో శుక్రవారం చేరారు. బీజేపీ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరిన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బండి సంపత్, ఉపాధ్యక్షుడు గట్టు రమేష్, డైరెక్టర్లు ఎరవేని రవి, బండి పెద్ద కొమురయ్య, గట్టు రాజయ్య, బండి కొమురయ్య, బండి సంపత్, కొలిపాక రాయమల్లు, గట్టు రాయమల్లులు పార్టీలో చేరగా ఎమ్మెల్యే రసమయి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల వంశీధర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, రైతు బంధు సమితి కన్వీనర్ కడారి ప్రభాకర్, నాయకులు కడప శ్రీనివాస్, బొంగుని రేణుక, ఉపసర్పంచ్ తోట రాజమౌళి, నల్లగొండ తిరుపతి, శాతరా యాదగిరి, స్వామి, దాసరి రాజు, తోట రమేష్, శ్రీనివాస్, సుధాకర్, తిరుపతి, ప్రశాంత్, ఎరుకల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ గెత్సెమనే ప్రార్థన మందిరంలో గుడ్ ఫ్రైడే పర్వదినాన కరుణాపురం పాస్టర్ జోజి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ సమావేశంలో మాట్లాడుతూ.... వాక్యం ద్వారా ఏసుప్రభు సిలువలో పలికిన ఏడు మాటలు గూర్చి వివరించారు. ఈ లోక పాపం నిమిత్తం తనకు తానుగా తగ్గించుకుని సిలువలో మరణం పొందే అంత విధేయత చూపినవ్యక్తి ఏసుప్రభు అని పేర్కొన్నారు. అందుకే గుడ్ ఫ్రైడే ను మంచి శుక్రవారం గా పిలుస్తారని తెలిపారు. తిరిగి మూడవ రోజు ఏసుప్రభు పునర్ధానుడై లేస్తాడని అన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరీ సోదరీమణులు భక్తిశ్రద్ధలతో వాయిద్యాలతో పాటలు పాడుతూ ఉపవాస ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు ఇల్లందుల భద్రయ్య, వరికొప్పుల కొండయ్య, రామనాథం, సాల్మన్, గుల్లి పెద్ద మల్లయ్య, సారయ్య, గుల్లి కుమార్, మొగులయ్య, వీరస్వామి, రమేష్‌తో పాటు క్రైస్తవ సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట వర్తక సంఘం అధ్యక్ష బరిలో అయిత మహేష్

**- వ్యాపారులను మద్దతు కోరుతున్న మహేష్**



జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: కరీంనగర్ జిల్లాలోనే అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట పట్టణ వర్తక సంఘం ఎన్నికల బరిలో పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి అయిత మహేష్ బరిలో ఉన్నారు. ఈనెల 9వ తేదిన వర్తక సంఘం ఎన్నిక జరగనుండగా బరిలో అయిత మహేష్, కొండ్లె పాపయ్య బరిలో ఉన్నట్లు స్థానిక వ్యాపారులు పేర్కొన్నారు. అయిత మహేష్ ప్రస్తుతం జమ్మికుంట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఉంటూ ఆర్యవైశ్య సంఘం కొరకు పాటుపడుతూ అటు అధికార పార్టీ నాయకుల అండదండలతో ఆర్యవైశ్యులకు ఏ ఆపద వచ్చిన అండగా నిలిచి వ్యాపారుల సమస్యలపై స్పందిస్తానని అంటున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా వర్తక సంఘం ఎన్నికలు జరగడం గమనార్హం. ఏళ్ళ తరబడి వర్తక సంఘం అధ్యక్ష పదవి అయిత మహేష్ కుటుంబ సభ్యులే ఉండడం జరిగింది. మొదటి నుంచి కూడా ఈ కుటుంబం వర్తక సంఘం అభివృద్ధి కొరకు పాటుపడుతూ వచ్చింది. ఈసారి విధిలేని పరిస్థితిలో వర్తక సంఘం అధ్యక్ష ఎన్నికకు ఓటింగ్ జరపడం కనబడుతుంది. ఈ సందర్భంగా అయిత మహేష్ మాట్లాడుతూ.... తాను ఎన్నికల్లో గెలిస్తే కిరాణా వ్యాపార వర్గాలకు అందుబాటులో ఉండి వారికి ఏ ఇబ్బంది కలిగిన నేను అండగా నిలబడతానని ఆయన అన్నారు.

# బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన కాంగ్రెస్ నాయకులు



జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: బిజిగిరి షరీఫ్ అంకుశావలీ దర్గాలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ సలీం పాషా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బల్మూరి వెంకట్ ఆయురారోగ్యాలతో ఉండాలని, రాజకీయంగా మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని, అధికార పార్టీలు బల్మూరి వెంకట్ పై చేస్తున్నా రాజకీయ కుట్రలను తిప్పి కొట్టే విధంగా అతనికి ధైర్య సాహసాలు ఇవ్వాలని ప్రార్థనలు చేశారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని, ప్రజల ఆదరణ పొందాలని, ప్రజల ఆశీస్సులతో ముందుకు పోవాలని బిజిగిరి షరీఫ్ అంకుశావళీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, కాంగ్రెస్ నాయకులు చిన్నింటి నాగేంద్ర, పందిళ్ళ శంకర్, ఎర్రబెల్లి తిరుపతి రావు, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ అజ్మత్, మహమ్మద్ అలీ షరీఫ్, మహమ్మద్ హకీం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

తిమ్మాపూర్, ప్రభాత వార్త: మండల కేంద్రానికి చెందిన కొండ్ర రాజు (33) ఆర్థిక ఇబ్బందులతో గురువారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎల్ఎండీ ఎస్ఐ ప్రమోద్ రెడ్డి కథనం ప్రకారం.... రాజు గతంలో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేశాడు. మూడు నెలల క్రితం ఉపాధి పనిలో నుంచి తీసేయడంతో ఖాళీగా ఉంటున్నాడు. దీంతో ఆర్థిక ఇబ్బందులు అధికం కావడంతో మనస్థాపం చెందాడు. ఉద్యోగం లేకపోవడం, ఇల్లు గడవడం కష్టం కావడంతో గురువారం రాత్రి ఇంట్లో నుంచి బయటకు వచ్చారు. మహాత్మానగర్ శివారులోని చెరువు వద్దకు వచ్చి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం అటుగా వెళ్ళిన స్థానికులు మృతదేహం కనిపించడం తో సర్పంచ్ కు సమాచారం ఇచ్చారు. సర్పంచ్ పోలీసులకు విషయం తెలియజే యడంతో ఎస్ఐ ప్రమోద్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మరో వైపు రాజు రాత్రంతా ఇంటికి రాకపోవడంతో గాలింపు చేపట్టారు. ఇంతలో చెరువు వద్ద మృతదేహం ఉందని తెలియడంతో అక్కడికి వెళ్ళి చూడగా రాజు విగత జీవిగా కనిపించాడు. రాజుకు భార్య, రెండేళ్ళ కూత రు ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమి త్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



తిమ్మాపూర్, ప్రభాత వార్త: మండలంలోని ఇందిరానగర్ చెందిన రొడ్డ లత అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా ఆమెకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 15 వేల చెక్కు మంజూరైంది. సర్పంచ్ కాటిక వినోద, ఎంపిటిసి కొత్త తిరుపతి రెడ్డి చెక్కును వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు చేసిన సిఎం కేసీఆర్ కు సహకరించిన ఐటి శాఖ మంత్రి కేటీఆర్, ఆర్థిక మంత్రి హరీష్ రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు గ్రామ స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెంగని రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు రాంకిషన్, దామ కుమార్, మాజీ ఉప సర్పంచ్ కవ్వంపల్లి అంజి, వార్డు సభ్యులు బండమీది శ్రీనివాస్, దొంత శంకర్, నాయకులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి మానసిక వికలాంగులకు నిత్యవసర సరుకులు అందజేసిన ఓదెల గ్రామస్థులు



ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండలంలోని శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ఓదెల శివాలయం హనుమాన్ దీక్షాపరుల ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమంలో శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి వారు ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కోటగిరి స్వామి, ఐలి స్వామి, మార్క సతీష్, నాగపూరి సంతోష్, చింతల పరుశురాం, బుర్ర తిరుపతి తదితర హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## జార్ఖండ్ రాష్ట్ర పలనామ జిల్లా కలెక్టర్ దొడ్డే ఆంజనేయులు ప్రత్యేక పూజలు



జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి ఆలయంలో శుక్రవారం జార్ఖండ్ రాష్ట్రంలోని పలనామ జిల్లా కలెక్టర్ దొడ్డె ఆంజనేయులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటకు చెందిన స్వర్గీయ దొడ్డే పోచయ్య కుమారుడు జార్ఖండ్ రాష్ట్ర పలనామ జిల్లా కలెక్టర్ ఆంజనేయులు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు డింగరి ప్రవీణ్ కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. వారికి ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకుల మహేందర్, ఆలయ కార్యనిర్వహణ కార్యదర్శి ఆకుల రాజేందర్, కోశాధికారి మాగంటి భాస్కర్, ముదాం తిరుపతి, మధు, ఆకుల అశోక్ లు శాలువాలతో ఘనంగా సత్కరించారు. స్వామివారి ఫోటోను బహుకరించారు. ఈ కార్యక్రమంలో స్వాములు శంకర్, దొడ్డే శ్రీకాంత్, పోడేటి పోచయ్య, జక్కె కిరణ్, అనిల్, దొడ్డే రాజు, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన యుప్ టివి అధినేత ఉదయానందన్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను యుప్ టివి అధినేత ఉదయానందన్ రెడ్డి పరామర్శించారు. బిఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు, మార్కెట్ కమిటి మాజీ వైస్‌చైర్మన్ టంగుటూరి రాజ్ కుమార్ తల్లి రఫియా ఇటీవల గుండెపోటుతో మరణించగా, జమ్మికుంటలోని ఆయన స్వగృహంలో శుక్రవారం యుప్ టివి అధినేత ఉదయానందన్ రెడ్డి పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదే విధంగా సట్ల సునీల్ గౌడ్ తల్లి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి, కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్, బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఏబూసి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ముద్రగడ నవీన్ కుమార్, బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు ఆవుల తిరుపతి, టిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జీ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుష్ కిడ్స్ జోన్ ప్రారంభం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ఆరుష్ కిడ్స్ జోన్ షాపును శుక్రవారం జార్ఖండ్ రాష్ట్రంలోని పలమా జిల్లా కలెక్టర్ దొడ్డే ఆంజనేయులు తో కలిసి మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మద్ది లావణ్య సంపత్, పొనగంటి రాము తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ

### - పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

సిఎం కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధిలో తెలంగాణ దూసుకుపోతుందని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి అన్నారు. పట్టణంలోని తెనుగు వాడ 18వ వార్డులో జనరల్ ఫండ్ 26లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు, డ్రైనేజీ పనులకు శుక్రవారం ఆమె భూమి పూజ చేసి పనులను



ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సిఎం కెసిఆర్ ప్రధానంగా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, నూతనంగా ఏర్పడ్డ జిల్లాలపై అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలిపాక నర్సయ్య, కౌన్సెలర్లు కొలిపాక శ్రీను, కొలిపాక సంధ్య, చిరంజీవి, ఎఈ మనోహర్, వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, కాంట్రాక్టర్లు బయ్యపు కొమురయ్య, వార్డు ప్రజలు, మహిళలు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమత రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు.

# నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు నిండు ప్రాణం బలి

### - అతి వేగంతో సింగరేణి కార్మికుడు మృతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు నిండు ప్రాణం బలి అయిన సంఘటన గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతనకాలనీ వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది. యైటింక్లయిన్ కాలనీ నుంచి పోతనకాలనీ వైపు గాజంగి సంజీవ్ టిఎస్13ఇజి7202 నెంబర్ గల మారుతి వాగానార్ వాహనంలో చిత్తుగా మద్యం సేవించి



రోడ్డుపై జిగ్ జాగ్‌గా డ్రైవింగ్ చేస్తూ పోతనకాలనీ నుంచి జిడికె 11 ఇంక్లయిన్‌కు నైట్ డ్యూటీ నిమిత్తం టిఎస్02ఈజెడ్ 9675 స్కూటీపై వెళ్తున్న మామిడి శరత్ కుమార్ (27)ను ఢీకొట్టాడు. రోడ్డు ప్రమాదంలో శరత్ కుమార్ తలకు బలమైన గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందాడు. సంజీవ్ మద్యం మత్తులో డ్రైవ్ చేస్తూ మొదటగా సంతోష్‌నగర్ చౌరస్తా వద్ద ప్రమాదకరంగా కారు నడిపి జూస్ సెంటర్ వలీయొద్దిన్ బండిని సైతం ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ క్రమంలో కారు ఆపకుండా అదే స్పీడ్‌తో వెళ్తూ శరత్ కుమార్ స్కూటీని ఢీకొట్టాడని తెలిపారు. మృతుని తండ్రి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోదావరిఖని టూటౌన్ ఎస్ఐ శ్యాంపటేల్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అవధులు లేని త్యాగధనుడు యేసుక్రీస్తు

మంథని - ప్రభాతవార్త




తనను శిలువ వేసి దేహానికి శిలలు కొడుతున్న వారి క్షమించాలని భగవంతున్ని వేడుకున్న మహోన్నత క్షమాగుణం కల్గిన మహానీయుడు యేసుక్రీస్తు అని ఫాస్టర్ వల్లూరి ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో మానవులు కోసం యేసుక్రీస్తు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. గుడ్‌ఫ్రైడే క్రైస్తవులకు పవిత్రమైన రోజని ఆయన అన్నారు. మానవాళి పట్ల ప్రేమ, నిస్సాహాయుల పట్ల జాలీ అవధులు లేని త్యాగం సడలని ఒర్పు శత్రువుల పట్ల క్షమాగుణం అనే గొప్ప లక్షణాలు ఉండటం కరుణామయుడైన యేసుక్రీస్తుకే సాధ్యమైందన్నారు. ఈ లక్షణాలు ప్రతి ఒక్కరు పునికిపుచ్చుకోవాలన్నారు. తారతమ్యాలు లేకుండా మనుషులందరు ఒకటిగా ఉండేందుకు యేసు క్రీస్తు బోధనలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఈ సందర్భంగా యేసు క్రీస్తు శిలువలో పలికిన ఏడు మాటలను ధ్యానించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు కల్వల సామెల్, మంథని నవీన్, రాజేశ్, దయారాజ్, మార్క్, సంఘం పెద్దలు అంకరి కుమార్, ఎంకె జోసెఫ్, మంథని రణవీర్, సదానందం, హేమలత, పద్మజా, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో కుటుంబంకు అండగా ఉండాలి

రామగిరి, ఏప్రిల్07, ప్రభాతవార్త



ప్రతి మహిళ స్వయం ఉపాధి పొందుతూ తమ కుటుంబకు ఆర్థికంగా అండగా ఉండాలని ఆర్జీ3 ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు తన్నీరు శ్రీదేవి అన్నారు. శుక్రవారం నాగేపల్లి గ్రామంలోని మహిళలకు సెంటినరీకాలనీలోని సేవా భవన్‌లో, నాగేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ శిబిరాన్ని సర్పంచ్ కొండవేన ఓదేలు యాదవ్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా మహిళలు నేర్చుకుంటున్న శిక్షణలో భాగంగా వారు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల డ్రెస్‌లను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సింగరేణి సంస్థ గతంలో నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయసేకరణలో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈసదవకాశంను మహిళలు వినియోగించుకొని తమ కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉంటూ ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో శిక్షణ పొందుతున్న మహిళలు తదితరులున్నారు.

## ఘనంగా టెక్నికల్ కోడ్ -ఏ-థాన్ ఈవెంట్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లిలోని మథర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో కోడ్-ఏ-థాన్ ఈవెంట్‌ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ నవత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఎంతో ప్రతిభ కనబరిచి వివిధ ఎంఎన్‌సి కంపెనీలలో ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, సిఎస్ఇ విభాగ అధిపతి బూర్ల శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎఓ నరేష్, అకౌంట్ ఆఫీసర్ పవన్, సిఎస్ఇ డిపార్ట్‌మెంట్




రమేష్, పద్మ, శ్రీధర్, వంశీ, సవిత, రేణుక, కిషోర్, షబానా బేగం, బూమ్లింగం తదితరులున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థుల డ్యాన్స్ ప్రదర్శనలు అలరించాయి.




## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపాలిటీ పట్టణంలోని పలువురికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత రాధాక్రిష్ణ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే భాను ప్రసాద్ రావు సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి రిలీఫ్ ఫండ్ నుంచి సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబాలైన దేశెట్టి శివకు 57వేల చెక్కును, నిరుపేద మహిళ పద్మకు 80వేల రూపాయల చెక్కును, అశోక్ గౌడ్‌కు 17వేల రూపాయల చెక్కును వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు సిఎం కెసిఆర్‌కు, ప్రభుత్వ చీఫ్ విప్ భాను ప్రసాద్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షునిగా రాజ్ ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



విఠల్‌నగర్ క్లబ్ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షునిగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను శుక్రవారం ఆటో యూనియన్ సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సూరం మోహన్, ఉపాధ్యక్షునిగా కల్లగొర్ల శ్రీనివాస్, ఎండి.రజాక్, ప్రధాన కార్యదర్శిగా బర్ల కుమార్, కార్యదర్శిగా పూసనపల్లి కుమార్, కోశాధికారిగా పైడిపల్లి సంపత్, ఆర్గనైజర్ సెక్రటరీగా నేరెళ్ల నగేష్, కార్యవర్గ సభ్యులుగా రంజిత్, రమేష్, శ్రీనివాస్, రవీందర్, ముఖ్య సలహాదారులుగా శంకర్, కుమార్‌లను ఎన్నుకున్నారు. ఆటో యూనియన్ ఓనర్లకు, డ్రైవర్లకు ఏ కష్టం వచ్చిన కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా మక్కాన్‌సింగ్ అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చుక్కల శ్రీనివాస్ తదితరులున్నారు.

## బిజెపి శ్రేణుల సంబురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ బెయిల్‌పై జైలు నుంచి విడుదల అయిన సందర్భంగా బిజెపి రామగుండం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సంబురాలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు రావుల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, స్వీట్లు పంచారు. కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీన్ని ఖండిస్తూ బిజెపి నేతలు నిరసన తెలిపి, అనంతరం సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, నాయకులు సోమారపు లావణ్య అరుణ్ కుమార్, దుబాసి లలితా మల్లేష్, కాసిపేట శివాజీ, మాతంగి రేణుక, క్యాతం వెంకట రమణ, గాండ్ల ధర్మపురి, మామిడి రాజేష్, జక్కుల నరహరి, గోగుల రవీందర్ రెడ్డి, డేవిడ్, రాచకొండ కోటేశ్వర్, మిట్టపల్లి సతీష్, బిక్షపతి, సునీల్, గాండ్ల స్వరూప, బడి రాము, రాజ్‌కుమార్, బూషిపాక సంతోష్, ఋంగ మహేష్ తదితరులున్నారు.

# బిసి వర్గాలకు అండగా కేంద్ర ప్రభుత్వం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** బిసి వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడంలో బిజెపి నేతృత్వం లోని కేంద్రప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిజెపి అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు. ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో మండలంలోని నుస్తు లాపూర్‌లో శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ ఓబిసి పథకాల కరపత్రాల పంపిణీ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ..... దేశంలోని వెనుకబడిన తరగతుల కుటుంబాలకు, చేతివృత్తులపై ఆధా రపడిన ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాలుగా నిధులను అందిస్తున్నదని వివరించారు. కేంద్రం ఇస్తున్నటువంటి నిధులను రాష్ట్ర ప్రభుత్వం వేరే రకంగా వాడుకుంటున్నదని ఆరోపించారు. ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, అధికార ప్రతినిధి తాళ్ళపల్లి రాజు గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షులు దుర్శెట్టి రమేష్, జిల్లా ఈసి



మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, చెన్నబోయిన శ్రీనివాస్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, బొద్దు శ్రీనివాస్, మాచర్ల వీరేశం గౌడ్, గర్రెపల్లి యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ పేపర్ లీకేజిపై భగ్గుమన్న రాష్ట్ర మహిళా కాంగ్రెస్

**సిఎం,విద్యాశాఖ మంత్రి దిష్టిబొమ్మ దహనం**

**పాల్గొన్న జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నపత్రా లను లీకేజి చేస్తూ విద్యార్థులు, నిరుద్యోగ యువత జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని కరీంనగర్,జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్‌లు కర్ర సత్యప్రసన్నవెంకట్రామిరెడ్డి,తాటిప ర్తి విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డిలు అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పోటీ పరీక్షల నేపథ్యంలో ప్రభుత్వ నిర్లక్ష్యంతో జరుగుతున్న పేపర్ లీకేజిల ఘటన,మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణపై రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు మార్గదర్శనం చేశారు.అనంతరం రాష్ట్ర మహిళా విభాగం పక్షాన గాంధీ భవన్ ఎదుట టెన్త్ పేపర్ లీకేజి,ఇతర పోటీ పరీక్షల లీకేజిలను నిరసిస్తూ సిఎం కెసిఆర్,విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేయగా కరీంనగర్, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.తెలంగాణ ప్రభుత్వానికి విద్యార్థుల, నిరుద్యో గుల ఉసురు తగులుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడి పారదర్శకత విధానంతో పరీక్షల నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

## మహాపాదయాత్ర భక్తుడు దండె రవీందర్‌కు ఘన స్వాగతం

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్ట ణానికి చెందిన దండె రవీందర్ సమస్త మానవళి ధర్మ పరిరక్షణ కోసం ప్రజా శ్రేయస్సును కాంక్షించి చొప్పదండి పట్టణం నుండి కాశీ నగరానికి మహాపాదయాత్రగా వెళ్లి దైవ దర్శనం చేసుకుని తిరిగి చొప్పదండికి చేరు కోవడంతో ఆయనకు చొప్పదండిలోని పలు వురు భక్తులు అభి మానులు ఘన స్వాగతం పలికి ఆశీర్వదించారు. ఈ మేరకు ఆయన తోపాటు తొడుపునూరి రామన్న, గోపాల్‌రావుపేటకు చెందిన నాగమల్ల లచ్చయ్య, కటికెనపల్లికి చెందిన బాలరాజులు ఫిబ్రవరి 22న కాశికి కాలినడకన మహా పాదయాత్రను ప్రారంభించారు. వీరు గురువారం రాత్రి చొప్పదండికి తిరిగి రావడంతో వందలాది మంది భక్తులు స్థానిక అయ్యప్ప ఆలయంలో ఘనంగా స్వాగతం పలికి రథంపై పురవీధుల గుండా శోభయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తి పాటలను కోలాటాలను వేస్తూ పురవీధులగుండా శోభయాత్రను నిర్వహించారు. దేవాలయాలలోని అర్చకులు వారికి అశీర్వచనాలను అందజేశారు.

## జ్ఞాన సరస్వతి ఆలయానికి విరాళం




**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణానికి అభివృద్ధికి పట్టణానికి చెందిన బొల్లం ఉమ సాంబమూర్తి దంపతులు విరాళాన్ని అందించి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు ఆలయ నిర్వాహకులకు 10116 రూపాయలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానఅర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవ్యకుమార్, గుర్రం ఆనందరెడ్డి, బొల్లం మల్లికార్జున్, బొల్లం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

**రామడుగు ప్రభాతవార్త:** మండలంలోని శానగర్ గ్రామానికి చెందిన ఎంపిటిసి కొత్త పద్మ, భర్త వెంకటేష్ కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు విషయం తెల్సుకున్న చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి కొత్త వెంకటేష్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయన వెంట చిరుత రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కేటిఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గెల్లు శ్రీనివాస్ యాదవ్



**జమ్మికుంట, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గా గెల్లు శ్రీనివాస్ యాదవ్ నియామకమైన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఐటి పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ ని శుక్రవారం తన కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ, బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటిపి బ్లాక్ అయిందని సైబర్ నేరస్తుల నుండి ఫోన్‌కాల్

**రూ.1.90 లక్షలు మోసపోయిన బాధితుడు**

**ధర్మపురి, ప్రభాతవార్త :** తమ క్రెడిట్ కార్డు బ్లాక్ అయిందని తిరిగి పునరుద్ధరించడం కోసం మెసేజ్ పంపిస్తామని, మెసేజ్‌లో వచ్చే ఓటిపి చెప్పాలని నమ్మించిన ఓ సైబర్ నేరస్తుడు ధర్మపురికి చెందిన ఓ క్రెడిట్ కార్డు వినియోగదారుడి నుండి రూ. 1 లక్షా 90 వేలు కొల్లగొట్టిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. సదరు బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో తనకు జరిగిన అన్యాయం గురించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. క్రెడిట్ కార్డు పునరుద్ధరిస్తామని చెప్పిన తర్వాత ఓటిపి చెప్పగానే తన బ్యాంకులో ఉన్న రూ.లక్షా 90 వేలు డెబిట్ అయినట్లు బాధితుడికి మెసేజ్ వచ్చింది. మోసపోయినట్లు గమనించి తనకు వచ్చిన ఫోన్ నెంబర్‌కు తిరిగి వెంటనే కాల్ చేయగా ఎలాంటి స్పందన లేకపోవడంతో తనకు జరిగిన మోసం గురించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మోసపూరితమైన ఫోన్ కాల్‌లకు స్పందించకూడదని స్థానిక సీఐ కోటేశ్వర్ సూచించారు.

## ఈ నెల 11న ట్రైసైకిల్ల ఎంపిక శిబిరం

**-సిడిపిఒ కస్తూరి**



**చొప్పదండి ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ సహకారంతో శారీరక వికలాంగులకు ఖాళీవర్స్ ఆర్టిఫిషల్ లీమ్స్ బ్యాటరీ ట్రైసైకిల్ల అందజేసేందుకు ఈ నెల 11న చొప్పదండి పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిక శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు గంగాధర ప్రాజేక్టు ఐసిడిఎస్ సిడిపిఒ కస్తూరి తెలిపారు. 40% కంటే ఎక్కువ వికలాత్వం కలిగి 16 సంవత్సరాల వయస్సు పైబడి ఉండి కుటుంబ నెలసరి ఆదాయం 15వేలకు మించకుండా ఉన్న అభ్యర్థులు అర్హులని తెలిపారు. ప్రభుత్వం ఇదివరకు మోటరైజ్డ్ వెకిల్ పొందినవారు అనర్హులని వారు శిబిరానికి హాజరు కావద్దని అన్నారు. అసక్తి అర్హత గల దివ్యాంగులందరూ సదరం సర్టిఫికెట్ ఆదాయ ధృవీకరణ పత్రం ఆదార్‌కార్డు రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలలోగా హాజరుకావాలని సూచించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## ఆరోగ్య దినోత్సవ వేడుకలు



**రామడుగు ప్రభాతవార్త:** ప్రపంచ ఆరోగ్య సంస్థ దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యాక్షులుబుధరవు కార్తిక్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందిని ఆశ వర్కర్లను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బుధరవు కార్తిక్‌మాట్లాడుతూ మన ఆరోగ్యం మన బాధ్యత అనే విధంగా ప్రతి వ్యక్తి తన ఆరోగ్యంపై శ్రద్ధ వహించి ప్రతిరోజు వ్యాయామం చేస్తూ పోషక విలువలతో కూడిన భోజనం ఆకుకూరలు విటమిన్ కలిగిన పండ్లు తీసుకుని తనను తాను రక్షించుకోవాలని అన్నారు. మానవాళి మనుగడకు వాతావరణ కాలుష్యంపెను ప్రమాదంగా మారిందని కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతుబాధ్యతగా చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి పాపిరెడ్డి, కొలిపాక కమలాకర్, రమేష్, హరికృష్ణ, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో వేతనాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం

**- టిపిఎస్ఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముత్యాల సందీప్**



పెద్దపల్లి, ప్రభాతవార్త. జిల్లాలో పల్లెలను ప్రగతి బాట పట్టించడంలో కీలకంగా వ్యవహరిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సకాలంలో వేతనాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బంది పడుతున్నామని తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముత్యాల సందీప్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి దుర్భరంగా మారిందని, రెండు నెలలుగా వేతనాలు లేవని, ప్రొబేషనరీ పీరియడ్ రెండు సంవత్సరాలకు గాను మూడు సంవత్సరాలు చేసి మరల దానిని నాలుగు సంవత్సరాలు పొడిగించారని పేర్కొన్నారు. ఏప్రిల్ 12న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ పీరియడ్ పూర్తి కాబోతుందని, కావునా వెంటనే నాలుగు సంవత్సరాల సర్వీస్‌తో కూడిన క్రమబద్ధీకరణ, సీనియర్ అసిస్టెంట్లకు పేస్కేలు కల్పిస్తూ ప్రభుత్వ జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయిలో ఉత్తమ 20 గ్రామ పంచాయతీలలో మన తెలంగాణలోనే 18 గ్రామ పంచాయతీలు ఎంపిక కాబడ్డాయని, ప్రస్తుతం జాతీయ పంచాయతీ అవార్డులలో తెలంగాణ పేరు మారుమోగుతుందని, ఎన్నో అవార్డులు, రివార్డులు వచ్చాయని తెలిపారు. దీని వెనుకాల పంచాయతీ కార్యదర్శుల కృషి ఉందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని, ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేసి సర్వీస్ బుక్కు నిర్వహించాలని, సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేకుంటే దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపట్టి తగిన రీతిలో ప్రభుత్వానిక బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# సోదర భావానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు

**- టిపిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విజయరమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త. పవిత్ర రంజాన్ హిందూ,న ముస్లిం సోదరులు సమైక్యంగా పాల్గొనే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి, సోదర భావానికి ప్రతీకగా నిలుస్తున్నాయని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణా రావు అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంబి గ ఆర్డెన్ డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో ముస్లిం సోదరులకు, ముస్లిం మహిళల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందుకు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు. ముందుగా ముస్లిం మత పెద్దలతో కలిసి విజయరమణ రావుపావని దంపతులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, సి.సత్యనారాయణ రెడ్డి, వేముల రామ్మూర్తి, భూషణవేణి సురేష్ గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, సయ్యద్ మస్రత్, నూగిల్ల మల్లయ్య, మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, బూతగడ్డ సంపత్‌తోపాటు తదితరులున్నారు.

## ఆలయ నిర్మాణంకు విరాళం అందజేత



ముత్తారం, ప్రభాతవార్త. ముత్తారం మండలం ఖమ్మపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న సీతారామాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణంకు ఉగ్గె వెంకన్న 50,016 రూపాయల విరాళాన్ని శుక్రవారం సర్పంచ్ సముద్రాల రమేష్, ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన దాత ఉగ్గె వెంకన్నను ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిటిసి అల్లం తిరుపతి, మాజీ సర్పంచ్ చంద్రగిరి దుర్గయ్య, ఆలయ కమిటీ సభ్యులు పెట్టెం నారాయణ, అల్లం లక్ష్మీరాజ్యం, గ్రామస్తులు అల్లం తిరుపతి, బగ్గని శ్రీనివాస్, ఉగ్గె మొగిలి, మోసం సత్తయ్య తదితరులున్నారు.

## విధుల్లోనే గుండె పోటుతో సింగరేణి కార్మికుడు మృతి



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త. సింగరేణి ఆర్జీ 2లో గుండెపోటు మరణాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల గుండె పోటుతో పలువురు సింగరేణి కార్మికులు మరణించిన సంఘటనలు మరువకముందే మరో ఘటన ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3లో శుక్రవారం 2వ షిఫ్ట్‌లో రాత్రి జరిగింది. ఆర్జీ 2లోని ఓసిపి 3లో డ్రిల్ కేబుల్ బాయ్‌గా పని చేస్తున్న ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన గొట్టెముక్కల చినరాజిరెడ్డి అనే సింగరేణి కార్మికుడు ఆకస్మాత్తుగా గుండె పోటు రావడంతో విధులు నిర్వహిస్తూ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు స్థానిక కార్మికులు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు బట్టల సంచులు పంపిణీ చేసిన బొద్దుల



ఎలిగేడు,ప్రభాతవార్త : ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి జెడ్పీటీసి బొద్దుల లక్ష్మణ్ శుక్రవారం బట్టల సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలను నిర్మూలించేందుకు ప్లాస్టిక్ రైతు సమాజం కోసం గ్రామాల్లో బట్టల సంచులను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవలను జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల కాంతయ్య, కేసీఆర్ సేవాదళ్ మండల అధ్యక్షుడు బింగి రాజు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్‌గా భాసంపెల్లి



ఎలిగేడు,ప్రభాతవార్త : ఏప్రిల్ 14న జరిగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతో కమిటీని గురువారం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బంగ్లా శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఎన్నుకొన్నారు. గౌరవ అధ్యక్షుడిగా బూర్ల సత్యనారాయణ జయంతో కమిటీ అధ్యక్షుడిగా బాసంపెల్లి రాజేశం,ప్రధాన కార్యదర్శిగా కవ్వంపల్లి శంకర్,ఉపాధ్యాక్షులుగా మండియ శ్రీధర్,తాండ్ర శంకర్,ఇరువురాల రవి,మనోహర్,సహాయ కార్యదర్శిగా బసంపల్లి శ్రీనివాస్,అనంపల్లి శంకర్,మద్దెల సంపత్,కోశాధికారి కాంపల్లి బాబు,ప్రచార కార్యదర్శిగా గొల్లె లక్ష్మణ్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన గ్రామ అధ్యక్షుడు



ఎండపల్లి,ప్రభాతవార్త : ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామ శాఖ అధ్యక్షులు తాటికొండ శ్రీపాదరావు రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్.

## హోలీషాలోమ్ చర్చిలోదైవరాధన

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని హోలీషాలోమ్ చర్చిలో దైవరాదన నిర్వహించారు. ఈ మేరకు గుడ్‌ఫ్రైడే సందర్భంగా వందలాది మంది భక్తులు హాజరుకాగా బిషప్ డా. గుండేటి శాంతికుమార్ వారిని ఉద్దేశించి దైవరాదన చేశారు. ఏసుక్రీస్తు ప్రభువు సిలువ సందేశాన్ని భక్తులకు అందించారు. క్షమ హృదయం, తోటి వారిని ప్రేమించే మనసు ఉండాలని ఉద్బోదించారు. అలాఅయితేనే జీవితంలో శాంతి సమాదానం కలుగుతుందని భక్తులకు ఉపదేశించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి

కమాన్‌పూర్, ప్రభాతవార్త. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా ఇన్‌చార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్, జడ్పి చైర్మన్ పుట్ట మధులు లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని రొంపికుంటకు చెందిన గుండేటి రాజేష్‌కు 2.50లక్షల రూపాయల, ఎండి.అముల్లా ఖాన్‌కు 15,500 రూపాయల, పాలకుర్తి మండలం కన్నాలకు చెందిన టి.హరికకు 18వేల రూపాయల, ఎస్.సాయికుమార్‌కు 12వేల రూపాయల విలువ గల సిఎం ఆర్ఎఫ్ చెక్కులను వారు అందజేశారు.

## మున్నూరుకాపు సంఘం డైరెక్టర్‌గా శ్రీమన్నారాయణ



చందుర్తి, ప్రభాతవార్త : వేములవాడ శ్రీరాజరాజేశ్వర మున్నూరుకాపు సత్రం డైరెక్టర్‌గా చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎర్రం శ్రీమన్నారాయణ ఎన్నికయ్యారు. శుక్రవారం సంఘంలో జరిగిన ఎన్నికల్లో డైరెక్టర్‌గా శ్రీమన్నారాయణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ మాట్లాడుతూ చందుర్తి మండలంలో మున్నూరుకాపు సంఘం సభ్యుల అభ్యున్నతికి తనవంతుగా కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల మున్నూరుకాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన దివ్యాంగుల నాయకులు

*బీబీనగర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

కెతెలంగాణ రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావును ఆయన నివాసంలో శుక్రవారం దివ్యాంగుల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్రంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. వికలాంగుల శాఖకు బడ్జెట్ పెంచాలని, దివ్యాంగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఆరోగ్య శాఖలో బ్యాక్ లాగ్ పోస్టులు వికలాంగులకే ఇవ్వాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మెరుగు శివక్రిష్ణ, యాదాద్రి జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు తదితరులున్నారు.



## నూతన అధ్యక్షులకు ఘన సన్మానము

*చౌటుప్పల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

చౌటుప్పల్ బ్లాక్, మండల, మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహగౌడ్‌లను రాజీవ్ స్మారక భవన్‌లో శుక్రవారం పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంల్లో మాజీ ఎంపిపి చిక్కా నర్సింహ, జింద్రు అంజిరెడ్డి, ముప్పిడి సైదులుగౌడ్, గోపి సుధాకర్, నల్ల నర్సింహ, బత్తుల శ్రీహరి, ఎం.ఎ.ఖయ్యూం, దోర్నాల శ్రీనివాస్; కేతరాజు అచ్చయ్య, గుండు నర్సింహ, వెంకటేష్, బీమిడి ప్రదీప్, మేకల దేవేందర్‌రెడ్డి, కడగంచి



వెంకటేశం, పాలమాకుల నర్సింహ, మునుకుంట్ల రాజు, పన్నాల రాజారెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, నీలు నాయక్, శంకర్, చరణ్, వెంకటేశం, భార్గవ్, ఊదరి శ్రీనివాస్, చంద్రయ్య, విక్రమ్, దాన్‌రెడ్డి, యాస నర్సింహారెడ్డి, రాఘవరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

## జాతీయ పంచాయతీ రాజ్ పురస్కారాలలో అగ్రభాగాన తెలంగాణా

*సూర్యాపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:*



సూర్యాపేట మహిళా చైతన్యానికి జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. మంత్రి జగదీష్‌రెడ్డి దత్తత గ్రామం ఏపూర్‌కు జాతీయ పురస్కారం ప్రకటించారు. జాతీయ స్థాయిలో మొత్తం 27 అవార్డులు ప్రకటిస్తే అందులో 13 సాధించుకున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డును నమోదు చేసుకుంది. యావత్ భారతదేశంలో అతిపెద్ద రాష్ట్ర ఉత్తరప్రదేశ్, తమిళనాడు, అస్సాం, అండమాన్ నికోబార్ దీవులకు ఒక్కొటి రాగ, తెలంగాణ తరువాత అతి చిన్న రాష్ట్రంగా ఉన్న కేరళకు 4, జముకాశ్మీర్‌కు 3, ఒడిస్సా 3, మహారాష్ట్ర కు 3 అవార్డులు దక్కాయి. అదే విధంగా 13 అవార్డులు దక్కించుకుని నెంబర్ వన్ స్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన నాలుగు గ్రామపంచాయితీలు మొదటి ర్యాన్క్ సాధించగా, రెండవ స్థానంలో రెండు గ్రామ పంచాయితీలు, మూడవ స్థానంలో మరో మూడు గ్రామ పంచాయితీలు పురస్కారాలు పొందాయి

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



*మందమర్రి, ప్రభాతవార్త*

పట్టణంలోని పలు చర్చిలలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవ సోదరులు అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. పట్టణంలోని సిఎస్ఐ చర్చి పాస్టర్ రెవ.బంటు జెర్మియా ఆధ్వరంయంలో చర్చిలో మధ్యాహ్నం ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఈ సందర్భంగా ఏసుక్రిస్తు సిలువలో పలికిన ఏడు మాటలను ధ్యానించారు. మానవాళి రక్షణ కోసం యేసుక్రిస్తు సిలువలో తన ప్రాణాలను త్యాగం చేశారని, దీంతో మానవాళి రక్షింపబడ్డారన్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఇతరుల ఎడల ప్రేమ, జాలి, దయ కలిగి ఏసుక్రీస్తు అడుగు జాడలలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, మహిళలు, అదిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టు కోసం ఏప్రిల్ 18 నుంచి సిపిఐ పాదయాత్రలు

## నెల్లికంటి సత్యం

*చౌటుప్పల్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

మునుగోడు నియోజవకర్గంలో పెండింగ్ ప్రాజెక్టుల కోసం సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 18 నుంచి పాదయాత్రలు చేపట్టినట్లు సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జీ నెల్లికంటి సత్యం అన్నారు. చౌటుప్పల్‌లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన పార్టీ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాల పంపకీలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వాటా తేల్చకుండా ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఈ ప్రాంతంలో పాదయాత్రలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 18న చౌటుప్పల్‌లో ప్రారంభమైన పాదయాత్ర మే 5న చండూరు సభతో ముగియడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాదయాత్రకు తరలి వర్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి



పల్లె శేఖర్‌రెడ్డి, కురుమిద్దె శ్రీనివాస్, వీరస్వామి, ఉడుత రామలింగం, ఎస్.ఎ.రహమాన్, పిల్లి శంకర్, బద్దుల సుధాకర్ యాదవ్, కొండూరు వెంకటేశం, అంజయ్య, నర్సింహ, భిక్షపతి, అంజయ్య, యాదయ్య, పాండు, పాపయ్య, బుచ్చయ్య, కృష్ణ, భాస్కర్ తదితరులున్నారు.

## నెల్కి వెంకటాపూర్‌లో ఘనంగా ఆరాధనలు

*దండేపల్లి రూరల్, ప్రభాతవార్త*


గురువులు రె.యస్.వర్ధప్రసద్ రావు ఆధ్వర్యంలో దండేపల్లి మండలంలోని నెల్కి వెంకటాపూర్ గ్రామంలో గుడ్‌ఫ్రైడే ఆరాధనలు ప్రతి ఏటా యేసు సిలువ మరణాన్ని జ్ఞాపకం చేసుకొని గుడ్‌ఫ్రైడేగా జరుపుకుంటారు. ఈ ఆరాధనలో భాగంగా ప్రపంచానికి ప్రేమ, క్షమాపణ, శాంతి నేర్పింది క్రీస్తు ఒక్కడే అని, ఆయన మార్గాలు ఆచరిస్తే ఏ గొడవలు, విద్వేషాలు, కలహాలులాంటివి మనుషుల్లో ఉండవని గురువులు వర్ధప్రసాద్ రావు బోధించారు. ఈ ఆరాధనలో స్థానిక సంఘస్తులు చిన్నలు, పెద్దలు సంతోషంగా పాల్గొని ఆరాధన అనంతరం చెర్చి వద్దనే భోజనాలు చేసి ఉపవాసం ముగించుకోవడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీని నష్టపరిచే చర్యలు మానుకోవాలి

## చర్యలు మానుకోవాలిడమ్మీ ఇంచార్జీపై అధిష్టానంకు ఫిర్యాదు చేస్తాం

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త*

ఏకపక్ష నిర్ణయాలతో మండల కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక చేయడం సరైంది కాదని, పార్టీకి నష్టపరిచే చర్యలు మానుకోవాలని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ కృష్ణారెడ్డి ఒంటెద్దు పోకడలతో పార్టీకి నష్టం జరిగే ప్రమాదముందన్నారు. ఈ విషయంపై అధిష్టానంకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో చిలువేరు కృష్ణ, చిలుకూరి అంజయ్య, బందుల బాలక్రిష్ణ, మైలారం రాములు, చిలేవేరు నర్సింహ, అందె నరేష్, బైకని నరేందర్, బోయిని నర్సింహ, రత్తుపల్లి యాదయ్య, మల్లేశం, దానయ్య, రమేష్, వెంకటయ్య, విజయ్,



లింగస్వామి, నర్సిహ, వీరస్వామి, సోమయ్య, లింగస్వామి, నగేష్, లింగస్వామి, గుత్తా రవీందర్‌రెడ్డి, గాలయ్య, శీతయ్య తదితరులున్నారు.

## యాసంగి వరి కోతలు షురూ

*హాజీపూర్, ప్రభాతవార్త*

జిల్లాలోని హాజీపూర్ మండలం లోని రబీ సీజన్ వరి కోతలు ప్రారంభ మయ్యాయి. ఆయా మండలాల్లో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకముందే పంట చేతికి రావడంతో రైతులు వరికోత యంత్రాలతో పంట కోతకు సిద్ధమయ్యారు. మండలంలో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 7198 ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. ఇప్పటికే మండలంలోని పెద్దంపేట. గొల్లపల్లి, గుడిపేట. నంనూర్, గుడిపేటన, కర్ణమామిడి గ్రామాల్లో వరి పక్వానికి రాగా హార్వెస్ట్ యంత్రాలతో వరి కోతలు చేపట్టారు. మరో వైపు వరికోత యంత్రాల యజమానులు సిండికేట్‌గా ఏర్పడి గంటకు రూ.2500 వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాను ఏర్పాటు చేయకపోతే దళారులు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.1810 ధరను రూ.1600లకు తగ్గించే ప్రమాదం ఉందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. అదే సమయంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు దిశగా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# 50వేల రూపాయల అక్రమ కలప పట్టివేత

*జన్నారం, ప్రభాతవార్త*

50వేల రూపాయలు విలువ గల అక్రమ కలపను అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. కవ్వాల్ పులుల సంరక్షణ కేంద్రం పరిధిలోని జన్నారం డివిజన్‌కుచెందినమొర్రిగూడ,కామన్ పెల్లి, దేవునిగూడ, కవ్వాల్ హాస్టల్ తండ, కొత్తూరు పల్లె, నాయకపు గూడ పలు గ్రామాలలో శ్రుక్రవారం రోజున మండల అటవీ అధికారి ఆదేశానుసారం ఎఫ్ఆర్ఓ హఫీజొద్దిన్ ఆధ్వర్యంలో అటవీశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేయడంతో అక్రమంగా నిలువ ఉంచిన 23 టేకు చెక్కలు 2 టేకు దుంగలను పట్టుకున్నట్లు పట్టుకున్న కలప విలువ సుమారు 50వేల వరకు ఉంటుందని ఎఫ్ఆర్ఓ హఫీజొద్దిన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవిలోని టేకు చెట్లను నరికి అక్రమంగా దుంగలను తీసుకురావడంగాని ఇండ్లలో నిలువువుంచడం చట్టరీత్యా నేరం అని ఎంతటివారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు

### ఆత్మ గౌరవానికి ప్రతీక డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

*మునగాల, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త)*

పేదలు ఆత్మగౌరవంగా బతికేందుకు సీఎం కెసిఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం తీసుకు రావడం జరిగిందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కలకోవ గ్రామంలో రూ. 2,01,60,000 వ్యయంతో నిర్మించిన 40 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించాలనే లక్ష్యంతో నిర్మించారన్నారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించడానికి మన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అన్నారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు ఇరుకు గదులు,



ఇబ్బందులతో కూడిన నిధులు, అతి తక్కువ వ్యయంతో అరకొర వసతులతో ఇచ్చిన ఇళ్లు కాకుండా సీఎం కెసిఆర్ తెలంగాణలో నిరుపేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉండే విధంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తున్నారన్నారు. ప్రభుత్వమే స్వంతంగా నిర్మించి లబ్ధిదారులకు అప్పగిస్తుందన్నారు. ఇలా ఏ రాష్ట్రంలోనూ జరగడం లేదన్నారు. ప్రభుత్వం నిరుపేదల పక్షపాతిగా పనిచేస్తుందన్నారు. త్వరలో సొంత స్థలం ఉన్న పేద ప్రజలకు ఇండ్ల నిర్మాణానికి రూ. 3 లక్షలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఎంపికలో పారదర్శకత పాటిస్తూ లబ్ధిదారులను ఎంపిక చేశామన్నారు. ఎలాంటి అవినీతికి తావులేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, కందిబండ సత్యనారాయణ, నల్లపాటి శ్రీనివాసరావు, ఎలకా నరేందర్‌రెడ్డి, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, సర్పంచ్ కొంపల్లి సుజాత వీరబాబు, ఎంపిటిసి గన్నా భవాని నరసింహరావు, ఎల్‌పి రామయ్య, ఉడుం కృష్ణ, చింతకాయల ఉపేందర్, పాషా, రాంబాబుగౌడ్, వీరబాబు, నాగేందర్, ప్రభుత్వ అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో ప్రగతి విప్లవం

*మునగాల, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త)*

గ్రామపంచాయితీల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నర్సింహాపురం, కోదండరామాపురం గ్రామాల్లో ఒక్కొక్క గ్రామపంచాయితీ భవనానికి రూ. 20 లక్షల చొప్పున రూ. 40 లక్షల వ్యయంతో నూతన గ్రామపంచాయితీ భవనాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాతే రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి పల్లెకు రోడ్లు రావడమే కాకుండా ప్రతి గ్రామంలోనూ అంతర్గత రోడ్లు కూడా వచ్చాయని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ తెచ్చిన సీఎం కెసిఆర్ చొరవ తీసుకుని గ్రామపంచాయితీల



అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు టిఆర్ఎస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యలకా బిందు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, సర్పంచ్‌లు కారింగుల నాగమణి సైదులు, దేవరకొండ రమేష్, వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ రాంరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కనుమర్లపూడి శ్రీనివాసరావు, బొమ్మ చిన్న వెంకన్న, కృష్ణారెడ్డి, నాగేంద్రబాబు, రాంబాబు, గ్రామ పెద్దలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

*నడిగూడెం, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త)*

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గ్రామాల్లో చర్చిలను విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. క్రైస్తవులు పెద్ద ఎత్తున చర్చిలకు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఫాస్టర్లు ప్రార్థనల్లో పాల్గొని గుడ్‌ఫ్రైడే ప్రాధాన్యతను తెలియజేశారు. సిలువపై వేలాడదీసిన యేసయ్య పొందిన గాయాలచేతనే మానవులకు రక్షణ కలిగిందని ఫాస్టర్లు పేర్కొన్నారు. యెహోవా వలనే సహాయం కలుగుతుందని పేర్కొన్నారు. తోటి మానవులకు, సహాయం చేయాలని, ప్రాణకోటి పట్ల దయ కలిగి ఉండాలని పలు సూక్తులు చెప్పారు. అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని భక్తిపారవశ్యాన్ని చాటుకున్నారు. పాటలు పాడుతూ గుడ్‌ఫ్రైడే వేడుకల ప్రాధాన్యతను వివరించారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

*నడిగూడెం, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త)*

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరికి నిరసనగా ఈ నెల 10న జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ముందు జరిగే నిరసన దీక్షను విజయవంతం చేయాలని మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎండి ఖలీల్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి దున్నా అంజయ్య, కోశాధికారి ఎండి ఇబ్రహీం కోరారు. సమస్యలు పరిష్కరించాలని ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రికి వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత వైద్య, ఆరోగ్య చికిత్స సౌకర్యాలు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం వాయిదాలు వెంటనే విడుదల చేయాలని, పిఆర్‌సి ఏర్పాటు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని, డిసెంబర్ 17ను జాతీయ పెన్షనర్ల దినోత్సవంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించేంత వరకు దశల వారీగా ఆందోళన చేపడతామన్నారు. నిరసన దీక్ష అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.

## సంక్షేమ పథకాలపై ప్రచారం

*నడిగూడెం, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త)*



మండలంలోని చెన్నకేశవాపురం, వేణుగోపాలపురం గ్రామాల్లో శుక్రవారం పల్లె పల్లెకు ఓబీసీ - ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కరపత్రాలతో ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి చైతన్యపరిచారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఉపాధ్యక్షుడు ఎస్‌కె లతీఫ్, ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, ఉపాధ్యక్షుడు చల్లా శ్రీను, వెంకన్న, రెడ్డిపల్లి రాముడు, వెంకటేశ్వర్లు, గోపి, శేఖర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

*మునగాల, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త)*



వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎస్ఐ లోకేష్, సర్పంచ్ చింతకాయల ఉపేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సందీప్ జ్యూయెల్లర్స్ వారు సేవా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. మండుటెండలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివపంద్రాలో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, సేవా సమితి సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

*నడిగూడెం, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త)*



ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవార ం మండలంలోని వివిధ గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వైద్యాధికారి లక్ష్మీప్రసన్న ఈ సందర్భంగా పలు సూచనలిచ్చారు. ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు పాటించా లన్నారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే మంచి అలవాట్లను చేసు కోవాలన్నారు. మంచి అలవాట్ల ద్వారానే వ్యాధులు దరి చేరకుండా చూసు కోవచ్చన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం విషయంలో డాక్టర్ల సలహాలు, సూచ నలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కళావతి, విజయ్ కుమార్, శ్రీదేవి, శైలజ, మహేష్, మంజుల, రాధ, శ్రీదేవి, గీత, పద్మావతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నీటి కోసం అల్లాడుతున్న ఖానాపురం గ్రామస్తులు

### ఖాళీ బిందెలతో మహిళల నిరసన

*అనంతగిరి, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో 2, 3, 4, 5 వార్డులో గ్రామపంచాయితీ నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయా వార్డుల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 2వ వార్డు కాలనీ ప్రజలు మాట్లాడుతూ గత రెండు నెలలుగా నీరు రాకపోవడంతో అవస్థలు పడుతున్నామని, చుట్టుపక్కల కూడా ఎక్కడా బోరింగ్ లేకపోవడంతో నీటి కోసం హరిగోస పడుతున్నామన్నారు. అసలు వేసవి కాలం కావడంతో నీటి వాడకం ఎక్కువగా ఉండడం, పశువులకు నీళ్లు పెట్టడానికి కూడా నీళ్లు దొరకని పరిస్థితి ఉందన్నారు. ఇదే విషయమై గతంలో గ్రామానికి చెందిన వారు నీరు రావడం లేదని నిరసన వ్యక్తం చేసినా కనీసం అధికారులు ఇటువైపు వచ్చి చూసిన దాఖలాలు కూడా లేవని, ప్రజల సమస్యలపై పట్టించుకునే నాథుడే లేరని వాపోయారు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేపట్టి నీటిని విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## తమ్మరలో హాత్ సే హాత్ జోడో యాత్ర

*కోదాడ టౌన్, ఏప్రిల్ 7 (ప్రభాతవార్త)*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజలెవరూ సంతోషంగా లేరని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని తమ్మరలో హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. దేశంలో, రాష్ట్రంలో పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని రానున్న ఎన్నికల్లో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు చేయడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అన్నారు. పార్టీని బలోపేతం చేయడంతో పాటు స్థానిక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుదొడ్డి ధనమూర్తి, చింతలపాటి శ్రీనివాస్, బాల్‌రెడ్డి, బాగ్దాద్, సైదిబాబు, మాతంగి బసవయ్య, రంగారెడ్డి, నారపరాజు రంగారావు, జానీ, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకం అందని గడప... అభివృద్ధి జరగని ప్రాంతం లేదు

- కార్యకర్తలే బలం... బలగం - కలిసికట్టుగా ఉంటూ ముందుకు సాగాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల - కమాన్‌పూర్‌లో ఆత్మీయ సమ్మేళనం





**కమాన్‌పూర్, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ నాయకత్వంలో సంక్షేమ పథకం అందని గడప లేదని, అభివృద్ధి జరగని ప్రాంతం లేదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రంలోని ఆదివరహ స్వామి కల్యాణ మండపంలో శుక్రవారం బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా కమాన్‌పూర్ క్రాస్ రోడ్డు నుంచి ఆదివరహ స్వామి కల్యాణ మండపంలో జరిగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం వరకు బిఆర్ఎస్ శ్రేణు బైక్ ర్యాలీతో బిఆర్ఎస్ ఇన్‌చార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్, జడ్పి చైర్మన్ పుట్ట మధులకు స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. అలాగే రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ఆదివరహ స్వామి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చైర్మన్ ఇనగంటి ప్రేమలత శాలువా కప్పి, సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. సీమాంధ్రుల పాలనలో తెలంగాణ అభివృద్ధికి, ప్రజలు సంక్షేమానికి నోచుకోలేదని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి సిఎం కెసిఆర్ అధికారంలోకి వచ్చాక దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం... బలగమని అన్నారు. పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా ఉంటూ ముందుకు సాగాలని సూచించారు. కార్యకర్తలందరిని ఏకతాటిపైకి తీసుకు వచ్చేందుకే ఆ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిఎం కెసిఆర్ పాలనను దేశ ప్రజలు కోరుకుంటున్నారని, మళ్లీ తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని, ఈసారి దేశంలో బిఆర్ఎస్ రాణించాలని ఆకాంక్షించారు. పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానికంగా ఉండే నాయకులతోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని, ఊళ్లో ఉండే నాయకుడు కావాలా... ఉండని నాయకుడు కావాలా అనే చర్చ మంథని నియోజక వర్గంలో విస్తృతగా చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశంగరి ఒచేలా తెలంగాణలో కెసిఆర్ పాలన సాగుతుందని, రాబోయే ఎన్నికల్లో ఇటు తెలంగాణలో, అటు దేశంలో బిఆర్ఎస్ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ నియోజక వర్గంలో 40 ఏళ్ల తండ్రి, కొడుకుల కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచి నాలుగేండ్లలో నియోజక వర్గంలో బ్రిడ్జీలు, రహదారులు, అంతర్గత రహదారులు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అండగా ఉంటూ బిఆర్ఎస్ పార్టీని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. మంథని నియోజక వర్గంలో చైతన్యవంతమైన మండలం కమాన్‌పూర్ అని కితాబ్ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో మంథని నియోజక వర్గ అభ్యర్థిగా తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో భూపాలపల్లి జడ్పి చైర్మన్ జక్కు శ్రీ హర్షిణి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, ఎంపిపి రాచకొండ లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాజలింగు, పిఎసిఎస్ చైర్మన్లు ఇనగంటి భాస్కర్ రావు, మల్క రామస్వామి, చల్లా నారాయణ రెడ్డి, ఆదివరహ స్వామి దేవస్థానం చైర్మన్ ఇనగంటి ప్రేమలత, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బొల్లెపల్లి శంకర్ గౌడ్, ఎంపిటిసి ఫోరం మండల అధ్యక్షులు బోనాల వెంకటస్వామి, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామివారి దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. వేకువ జాము నుండే పవిత్ర పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజలు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది.

## మరో ప్రతిష్ఠాత్మకమైన జాతీయ అవార్డును సాధించిన పెద్దపల్లి జిల్లా

- ఏప్రిల్ 17న రాష్ట్రపతి చేతుల మీదుగా ఢిల్లీలో అవార్డు ప్రదానోత్సవం



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాకు మరో జాతీయ అవార్డు లభించిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం జాతీయ పంచాయతీ అవార్డులలో భాగంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం కింద 27 గ్రామ పంచాయతీలకు అవార్డులు ప్రకటిస్తే, అందులో తెలంగాణకు 8 అవార్డులు రావడం, ఆ 8 గ్రామ పంచాయతీలలో పెద్దపల్లి జిల్లా నుంచే ఒక్క గ్రామ పంచాయతీ ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ ఉండటం మనందరికీ చాలా గర్వకారణమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామ పంచాయతీకి జాతీయ స్థాయిలో క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీ విభాగంలో 3వ స్థానంలో నిలిచిందని, దీని కోసం కృషి చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల ప్రత్యేక అధికారులకు, ప్రజలకు, ప్రతీ ఒక్కరికి జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతూ, భవిష్యత్‌లో కూడా ఇదే విధంగా స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు.

# ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని కోర్టు విధులు నిర్వహించే అధికారులకు జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కోర్టు విధులు నిర్వహించే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ న్యాయ వాదులతో సమన్వయం పాటిస్తూ నేరస్థులకు శిక్ష పడేల విధంగా విధులు నిర్వహించాలని అన్నారు. నిరంతరం పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని పరిశీలిస్తు ఉన్నతధికారుల సలహాలు, సూచనలు పాటిస్తు కేసుల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సాంకేతికత ప్రస్తుత రోజుల్లో కీలకంగా మారిందని అన్నారు. అన్ని కేసుల్లో సైంటిఫిక్ ఆధారాలు ఖచ్చితంగా జమ చేయాలని అన్నారు. కోర్టు కేసులకు సంబంధించిన ప్రధాన కేసుల్లో నిందితులకు జీవిత ఖైదీ పడేలా కృషి చేయాలని శిక్షల శాతం పెరిగేల పని అధికారులను సిబ్బందికి రివార్డులు అందజేయడం జరుగుతుదని తెలిపారు. ప్రాసిక్యూషన్‌లో భాగంగా కోర్టు వారు జారి చేసిన నాన్ బెలుబుల్ వారెంటులను క్రమం తప్పకుండా అమలు పరచి నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషి చేసి కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయడంలో సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో పాటు కోర్టు డ్యూటీ సిబ్బందికి చాల బాధ్యత ఉంటుందని అన్నారు. కోర్టు విధులకు సంబంధించిన కార్యచరణ ప్రణాళికను అవలంబించాలన్నారు. ఈ సమావేశంలో సిఐ కిరణ్, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# నేడు సింగరేణి కార్మికుల మహాధర్నా

- కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసన - గోదావరిఖనిలో 10వేల మంది కార్మికులతో ధర్నా
- ప్రైవేటీకరణ రద్దు చేసే వరకు పోరాటం
- ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కొనసాగనున్న ధర్నా
- విజయవంతం చేయాలని రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సింగరేణి కాలరీస్ సంస్థను ప్రైవేటీకరణ చేస్తున్న విధానాలకు నిరసనగా మహాధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన గోదావరిఖనిలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) కేంద్ర కార్యాలయం ఆవరణలో కార్మికులతో ఒక ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం బిజెపి ప్రభావం లేని రాష్ట్రాలలో కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు. అలాంటి ప్రజా వ్యతిరేక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో లాభాల బాటలో నడిచే ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేయడానికి కుట్రలు చేస్తున్నారని ఈశ్వర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వాటా కలిగి ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న సింగరేణి కాలరీస్ సంస్థలో ప్రైవేట్ పేరుతో చిచ్చు పెడుతున్న కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి సంస్థలో కార్మికులకు వ్యతిరేకంగా ప్రైవేటీకరణ చేసి సుమారు 43వేల మంది కార్మికులను దాదాపు 30 వేల మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను ఇబ్బందులకు గురి చేసేందుకు ఒక పథకం ప్రకారం బిజెపి అడుగులు వేస్తుందని ఆయన తెలిపారు. బిజెపి నరేంద్ర మోడీ కుట్రలను తిప్పి కొట్టడానికి కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని మంత్రి కోరారు. నరేంద్ర మోడీ గోదావరిఖని ఆర్ఎఫ్‌సిఎల్ కర్మాగారాను జాతికి అంకితం చేయడానికి వచ్చిన సందర్భంగా సింగరేణి సంస్థను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ చేయమని మాట ఇచ్చి తిరిగి కార్మికులకు అన్యాయం చేస్తున్నారని మంత్రి అన్నారు. నరేంద్ర మోడీ మాట తప్పారని ఆయన గుర్తు చేస్తూ శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కార్మికులు అత్యధిక సంఖ్యలో నిరసన ప్రదర్శనలు చేయడానికి కదిలి రావాలని కోరారు. శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జరిగే మహా ధర్నా కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొప్పుల ఈశ్వర్ కార్మికులను కోరారు. ఈ సమావేశంలో టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డితోపాటు కేంద్ర కమిటీ సభ్యులు టిబిజికెఎస్ డివిజన్, రీజనల్ కమిటీ నాయకులు అధిక సంఖ్యలో కార్మికులు, నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కార్పొరేటర్లు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రెండవ విడత గొర్రెల పంపిణీ ఏర్పాట్లు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో రెండోవిడత గొర్రెల పంపిణీ కోసం అవసరమైన ఏర్పాట్లు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. గురువారం రాత్రి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో రెండవ విడత గొర్రెల పంపిణీ పథకం అమలుకు అనుసరించాల్సిన విధి, విధానాలు, అత్యవసరంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ జిల్లాలోని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్‌తో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో త్వరలో రెండ విడత గొర్రెల పంపిణీ పథకాన్ని అధికారికంగా ప్రారంభిస్తుందని, మన జిల్లా పరిధిలో ఉన్న 10,789 మంది లబ్ధిదారులకు రెండో విడత కింద పథకం అమలు చేయాల్సి ఉందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు చేసి ప్రభుత్వం ప్రారంభించిన వెంటనే జిల్లాలో గొర్రెల పంపిణీ అమలు జరిగేలా సన్నద్ధం కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్న మొత్తం 198 సొసైటీలలోని 10,789 మంది లబ్ధిదారులందరికీ రాబోయే ఆరు రోజులలో అవగాహన సమావేశాలు పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారుని వాటా కింద 43,750 రూపాయలను వెంటనే వర్చువల్ అకౌంట్‌లో జమా చేయాలని, 409 మంది మరణించిన లబ్ధిదారుల నామిని వివరాలను సేకరించాలని తెలిపారు. సమీక్షలో అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ, పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్‌డైరెక్టర్ డాక్టర్ వి.రవీందర్ రెడ్డి, జిల్లాలోని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ తదితరులున్నారు.

